రేపే అప్పన్న నిజరూప దర్శనం



- తొలి దర్శనం ఆలయ అనువంశిక ధర్మకర్తకు
- తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి భక్తులకు అనుమతి
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం

-6లో

నేడు చంద్రబాబు రాక

- సాయంత్రం 6 గంటలకు సీతంపేటలో సభ



విశాఖపట్నం, మే 8 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం నగరంలోని సీతంపేటలో నిర్వహించనున్న ఎన్నికల సభలో పాల్గొననున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో బస చేస్తారు. అయితే జగదాంబ జంక్షన్ నుంచి పూర్ణామార్కెట్ మీదుగా సీతంపేట వరకు చేపట్టాల్సిన రోడ్‌షో రద్దు అయినట్టు పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ తెలిపారు. చంద్రబాబునాయుడు గురువారం ఉదయం 9.25 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 10.35 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి 10.40 గంటలకు హెలికాప్టర్‌లో పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్లి ఎన్నికల సభలో పాల్గొంటారు. ఆ తరువాత విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ఎన్నికల సభకు హాజరై సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్‌లో విశాఖపట్నం చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు సీతంపేటలో నిర్వహించనున్న సభ వద్దకు చేరుకుంటారు. అక్కడ రాత్రి 7.30 గంటల వరకు ప్రసంగించనున్నారు. రాత్రికి సెవెన్‌హిల్స్ ఆస్పత్రి వెనుక ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బస చేస్తారు.

దారితప్పిన పాలన

గజానికొక గతుకు...అడుగుకో అతుకుతో ఉమ్మడి విశాఖ జిల్లాలోని రహదారులు దారుణంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కొన్ని పల్లెలకు కనీసం 108 వాహనం కూడా చేరుకోలేని దుస్థితి నెలకొంది. కనీస మరమ్మతులకు నోచుకోని రోడ్లు చెరువులను తలపించేలా ఛిద్రమైనా రూపాయి కూడా విదల్చలేదు. నిత్యం సంక్షేమం అంటూ కబుర్లు చెప్పే వైసీపీ నాయకులకు..గుంతలు పడిన రహదారులు కనిపించడం లేదా?...అని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రహదారి పనులకు నిధులు ఇవ్వకుండా ఆపేశారు. పోనీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రారంభించిన రోడ్ల పనులైనా పూర్తి చేశారంటూ అదీ లేదు. కనీసం రోడ్లు వేయలేని నాయకులు మళ్లీ ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీరా భవిష్యత్తుకు బాటలు వేసేది?...అంటూ ప్రశ్నిస్తున్నారు.

రోడ్లు వేయలేని నాయకులారా... మీకు ఓట్లు అడిగే అర్హత ఉందా?

ఉమ్మడి విశాఖ జిల్లాలోని రహదారులపై 'ఆంధ్రజ్యోతి' ఫోకస్... 'జన కేతనం' -8వ పేజీలో



రోడ్డే...డొంక కాదు!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది డొంక రోడ్డు కాదు...ప్రధాన రహదారే. ఎలమంచిలి మండలం పులపర్తి నుంచి ఏటికొప్పాక గ్రామానికి వెళ్లే మార్గం. మండలంలో మేజర్ పంచాయతీ, హస్త కళారంగంలో జాతీయ ప్రసిద్ధి చెందిన ఏటికొప్పాకకు వెళ్లే రహదారి గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి నిర్వహణ పనులకు నోచుకోకపోవడంతో గోతులమయమై పోయింది. కొద్దిదూరం అయితే రోడ్డు ఇరుపక్కలా ఆనవాళ్లు కోల్పోయింది. మధ్యలో మనిషి నడిచేందుకు మాత్రమే తారు మిగిలి ఉంది.



పరిశ్రమలపై జగన్నాటకం!

- ఎల్జీ ప్రమాదంలో 12మంది దుర్మరణం
- ఆ కంపెనీపై విశాఖలో తీవ్ర ప్రజాగ్రహం
- దీంతో దేశం వదిలిపోవాలనుకున్న ఎల్జీ
- కానీ, యాజమాన్యానికి జగన్ మద్దతు
- శ్రీసిటీలో కొత్త ప్లాంటు నడిపేందుకు సమ్మతి
- ఆ తరువాత ఏమైందో ఎల్జీపై తేల్చని వైనం
- నాలుగేళ్లయినా చార్జిషీట్ పెట్టని పోలీసులు
- కేసు ముగిస్తే తప్ప ఆ సంస్థ కదలలేని పరిస్థితి
- కావాలనే అడ్డంకులు.. ఎక్కడో డీల్ చెడిందని సమాచారం!
- టీడీపీ హయాంలో జింక్ భూముల అభివృద్ధికి ఎంఓయూ
- వైసీపీ వచ్చాక డీల్ కుదరక పెండింగ్‌లో ఆ ఫైల్

విశాఖ చరిత్రలో అతి పెద్ద ప్రమాదం అది! గోపాలపట్నం సమీపాన ఆర్ఆర్ వెంకటాపురంలోని ఎల్జీ పాలిమర్స్ కంపెనీ నుంచి స్టైరిన్ విష వాయువులు విడుదలై 12 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది అస్వస్థతకు గురయ్యారు. ప్రాణభయంతో చీకట్లో పారిపోతూ కాలువల్లో పడి చనిపోయినవారూ ఉన్నారు. అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆ కంపెనీపై తీవ్ర ప్రజాగ్రహం వ్యక్తమైంది. కానీ, యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున జగన్ అండగా నిలిచారు. బాధితులను మరోసారి గాయపరిచేలా వ్యవహరించారు. అంతమాత్రమే కాదు, చివరకు ఎల్జీ పాలిమర్స్ కంపెనీతోనూ జగన్నాటకం ఆడిన తీరు విశాఖలో చర్చనీయాంశంగా మారింది.

ప్రజలకు, కంపెనీలకు ఐదేళ్లూ కాళరాత్రే



ఎల్‌జీ పాలిమర్స్‌లో ప్రమాదం (ఫైల్)

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నంలో పరిశ్రమల వ్యవహారంలో తెర వెనుక 'జగన్నాటకం' నడిచింది. లొసుగులను అడ్డం పెట్టుకొని యాజమాన్యాల నుంచి భారీగా లబ్ధి పొందేందుకు పాలకులు ప్రయత్నిస్తూ వచ్చారు. అందినంత దండుకొని...ఆఖరి నిమిషంలో వారికి సహకారం అందించకుండా ముప్పుతిప్పలు పెట్టారు. నాలుగేళ్ల క్రితం విష వాయువులు వెదజల్లి 12 మందిని పొట్టబెట్టుకున్న ఎల్జీ పాలిమర్స్ కంపెనీ విశాఖపట్నం నుంచి వెళ్లిపోతామన్నా వెళ్లకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఈ ఘోరం జరిగినప్పుడు యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జగన్ అండగా నిలిచారు. చనిపోయినవారికి కోటి రూపాయల చొప్పున, అస్వస్థతకు గురైనవారికి రూ.25 వేలు, ఐదు గ్రామాల్లో ప్రతి వ్యక్తికి రూ.10 వేలు చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించారు. కానీ, అస్వస్థతకు గురైన చాలామందికి సాయం అందలేదు. ఇక ఈ విషవాయువుల ప్రభావం జీవితాంతం ఆ గ్రామాల ప్రజలపై ఉంటుందని నిపుణులు చెప్పగా, వారి కోసం అక్కడే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని వైసీపీ పాలకులు ప్రకటించారు. బాధిత గ్రామాల ప్రజలకు హెల్త్ కార్డులు ఇచ్చి, జీవితాంతం వారికి ఉచితంగా వైద్యం చేస్తామని చెప్పారు. కానీ ఆస్పత్రి కట్టలేదు. వారికి చికిత్సా అందించలేదు. ప్రమాదం జరిగిన నెలలోనే మరో ముగ్గురు చనిపోతే వారికి పరిహారమూ ఇవ్వలేదు. ఆ సంస్థలో రూ.100 కోట్ల విలువైన స్టైరిన్ ఉంటే...దానికి రక్షణ కల్పించి, విశాఖపట్నం నుంచి సముద్ర మార్గం గుండా నౌకలో సింగపూర్ తీసుకొని వెళ్లేందుకు జగన్ ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. కోర్టు ఆదేశాల మేరకు ఎల్జీ పాలిమర్స్ ఎండీ, సీఈఈ, మరో ఇద్దరు డైరెక్టర్లను అరెస్టు చేయగా, విదేశీయులైన వారు త్వరగా బయటకు వచ్చి, స్వదేశాలకు వెళ్లిపోయేందుకు ప్రభుత్వ పెద్దలు సహకరించారు. ఎల్జీ పాలిమర్స్ మళ్లీ ఇక్కడ కార్యకలాపాలు జరపకూడదని స్థానికులు ఆందోళన చేస్తే...ఈ పరిశ్రమను శ్రీసిటీలో ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక అనుమతులు ఇచ్చారు. విశాఖ ప్రజలు ఎల్జీ పాలిమర్స్ పీడ వదిలిపోయిందని ఊపిరి పీల్చుకుంటే...దానికి ఆఖరి ... మిగతా 6వ పేజీలో

భారీగా ఉద్యోగుల ఓటింగ్

పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నవారు 15,450 మంది

- ఇక్కడ పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు ఉన్నవారు మరో 5,005 మంది



విశాఖపట్నం, మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న ఉద్యోగులు భారీగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుధవారం ఏయూలో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో 3,722 మంది ఓటేశారు. దీంతో గడచిన నాలుగు రోజుల్లో 15,450 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్టయ్యింది. ఇక్కడ పనిచేస్తూ...ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు 5,005 మంది ఓటేశారు. జిల్లాలో పనిచేస్తూ ఇక్కడే ఓటు ఉన్న 13,076 మందిని తొలుత ఎన్నికల విధుల్లోకి తీసుకున్నారు. వీరందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఫారం-12 జారీచేశారు. ఈనెల ఐదో తేదీ నుంచి ఏయూ ఉన్నత పాఠశాలల్లో బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అధికారులు ఏర్పాట్లుచేశారు. అయితే జిల్లాలో మరో 2,374 మందిని తరువాత ఎన్నికల విధుల్లోకి తీసుకోవడంతో ఆలస్యంగా ఆర్డర్లు ఇచ్చారు. ఈలోగా పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం కావడంతో ఆలస్యంగా ఎన్నికల ఆర్డర్లు తీసుకున్న ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలకు రాగా...అప్పటికప్పుడు ఫారం 12 జారీచేశారు. దీంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసిన వారి సంఖ్య 15,450కు పెరిగింది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న వారి వివరాలు చూస్తే...భీమిలి నియోజకవర్గంలో 2,366 మంది, విశాఖ తూర్పులో 2,716, దక్షిణంలో 1,429, ఉత్తరంలో 2,307, పశ్చిమలో 1,421, గాజువాకలో 2,401, పెందుర్తిలో 2,810 మంది ఉన్నారు. కాగా బుధవారంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ... మిగతా 6వ పేజీలో

పాలీసెట్‌లో జిల్లా ఉత్తీర్ణత 89.02%

కంచరపాలెం, మే 8: పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్టు (పాలీసెట్) ఫలితాలను సాంకేతిక విద్యాశాఖ బుధవారం విడుదల చేసింది. విశాఖ జిల్లా 89.02% ఉత్తీర్ణతా శాతం సాధించింది. ఈ ఏడాది పరీక్షకు 12,147 మంది (7,265 మంది బాలురు, 4,882 మంది బాలికలు) హాజరయ్యారు. వీరిలో 6,379 మంది బాలురు, 4,434 బాలికలు కలిసి 10,813 మంది ఉత్తీర్ణులయ్యారు.

నగరానికి నీటి గండం

డెడ్ స్టోరేజీకి ఏలేరు రిజర్వాయర్‌లో నిల్వలు

- పది మోటార్లతో కాలువలోకి నీరు పంపింగ్
- నగర అవసరాల్లో మూడొంతులు అక్కడి నుంచే రాక
- మరో నెల రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే నీటి కష్టాలే
- ఇప్పటికే నీటి సరఫరాకు తరచూ అంతరాయం
- సాంకేతిక కారణాలంటూ ప్రజలను మభ్యపెడుతున్న అధికారులు



ఏలేరు రిజర్వాయర్‌లో అడుగంటిన నీరు



మోటార్ల ద్వారా నీరు విశాఖకు పంపింగ్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరానికి తాగునీటి గండం పొంచి ఉంది. నగరానికి ప్రధాన నీటి వనరు అయిన ఏలేరు రిజర్వాయర్‌లో నిల్వలు అడుగంటిపోయాయి. దీంతో మోటార్లు పెట్టి నీటిని కాలువలోకి పంపింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నగరంలో ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిలో మూడొంతులు ఏలేరు రిజర్వాయర్ నుంచే సరఫరా అవుతోంది. రిజర్వాయర్ డెడ్ స్టోరేజీకి చేరడం వల్ల నగరంలో నీటి సరఫరాపై ప్రభావం చూపుతోందంటున్నారు. గత వారం రోజులుగా నగరంలో ఏదో ఒక ప్రాంతానికి నీటి సరఫరా నిలిపివేతకు అదే కారణమనే వాదన వినిపిస్తోంది.

నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రతిరోజూ 80 మిలియన్ గ్యాలన్లు (ఎంజీడీ) నీరు అవసరం. ఇదికాకుండా స్టీల్‌ప్లాంట్, ఏపీఐఐసీ, గంగవరం పోర్టు, ఎన్‌టీపీసీ వంటి పరిశ్రమల అవసరాలకు మరో 50 ఎంజీడీల నీరు అవసరం. మొత్తం 130 ఎంజీడీల నీటిని జీవీఎంసీ అధికారులు సమీకరించి, కావాల్సిన వారికి సరఫరా చేస్తున్నారు. అయితే ఈ నీటిలో దాదాపు 90 ఎంజీడీలు కేవలం ఏలేరు రిజర్వాయర్ నుంచే తీసుకుంటున్నారు. అందులో 50 ఎంజీడీలు ప్రజల తాగునీటి అవసరాలకు, 30 ఎంజీడీలను స్టీల్‌ప్లాంటుకు మిగిలిన పది ఎంజీడీల నీటిని పోర్టు, ఏపీఐఐసీ, గంగవరం పోర్టు, ఎన్‌టీపీసీ వంటి పరిశ్రమలకు కేటాయిస్తున్నారు. మరో 40 ఎంజీడీల నీటిని రైవాడ, ముడసర్లోవ, తాటిపూడి, గంభీరం రిజర్వాయర్లతోపాటు గోస్తనీ నది ... మిగతా 6వ పేజీలో

చందనోత్సవం టికెట్లు పక్కదారి

- బ్యాంకుల్లో విక్రయించకుండా దొడ్డిదారిన కేటాయింపులు
- ఆన్‌లైన్‌లో అమ్ముతున్నామని కాకి లెక్కలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సింహాచలేశుని చందనోత్సవం టికెట్లు చేతులు మారుతున్నాయి. దేవస్థానం అధికారులే వాటిని పక్కదోవ పట్టిస్తున్నారు. ఎన్ని టికెట్లు ముద్రించారనే దానిపై రోజుకో మాట చెబుతున్నారు. పైకి ప్రొటోకాల్ లేదని చెబుతున్నా...అధికార పార్టీ నాయకులు అంతా ఒక్కొక్కరు 50 చొప్పున రూ.1,500 టికెట్లు కావాలని డిమాండ్ చేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర కార్పొరేషన్ల చైర్మన్లు తమ అనుచరులను పంపి టికెట్లు తీసుకుంటున్నారు. గత ఏడాదిలాగే ఈసారి కూడా పెద్ద టికెట్లు (రూ.1,500) కలెక్టరేట్ నుంచి కొన్ని, ఈఓ కార్యాలయం నుంచి కొన్ని జారీ అవుతున్నాయి. ఆ లెక్కలన్నీ గుట్టుగా ఉంచుతున్నారు. మీడియాకు మాత్రం ఆన్‌లైన్‌లో అమ్ముతున్నామని చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో ఎంత ప్రయత్నించినా ఒక్క టికెట్ కూడా దొరకడం లేదు. ఒక్కోరోజు ఒక్కో సమయంలో అమ్ముతున్నామని బుకాయిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రూ.1,500 టికెట్లను అధికారులు పక్కాగా వీవీఐపీలు, నాయకులు, పైరవీకారులకే ఇస్తున్నారు. సామాన్యులకు ఇవ్వడం లేదు. సింహాచలం దేవస్థానంలో మహారాజపోషకుల జాబితాలో ఉన్న వారికి కూడా ఈ టికెట్లు ఇవ్వడం లేదు. నగరంలో సుమారుగా ఓ 500 మంది తమకు రూ.1,500 టికెట్లు కావాలని ఈఓకి లేఖలు రాశారు. ఇంకో 24 గంటల్లో చందనోత్సవం ప్రారంభం కానున్నా...ఇప్పటివరకు వారికి ఎవరికీ ఎటువంటి సమాచారం లేదు. జిల్లా అధికారులకు ఏదో ఒక పేరుతో విరాళాలు ఇచ్చిన వారికి మాత్రం ఇప్పటికే అన్ని రకాల టికెట్లు చేరిపోయాయి.

చిన్న టికెట్లు కూడా

వేయి రూపాయల టికెట్లను కూడా పక్కదోవ పట్టిస్తున్నారు. సింహాచలంలోని ... మిగతా 6వ పేజీలో

అప్పన్న చందనోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



చందనోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' రూపొందించిన ప్రత్యేక సంచికను బుధవారం సింహాచలం ఈవో కార్యాలయంలో విడుదల చేస్తున్న ఉత్సవ ప్రత్యేకాధికారి కోడూరి రామచంద్రమోహన్, ఈవో శ్రీనివాసమూర్తి, స్వాతి ప్రమోటర్స్ ఎండీ మేడపాటి రమేష్‌రెడ్డి, డాల్ఫిన్ డయాగ్నస్టిక్స్ ఎండీ సురేశ్, ఆంధ్రజ్యోతి సర్క్యులేషన్ డైరెక్టర్ రామకృష్ణారావు, బ్రాంచి మేనేజర్ రామకృష్ణారావు, సిస్టమ్స్ మేనేజర్ కిశోర్‌బాబు, అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ చక్రవర్తి

విశాఖ ఉక్కును కాపాడండి..!

- దయచేసి బొగ్గు విడుదల చేయండి
- అదానీ పోర్టు నిర్వాసిత కార్మికులకు ఉక్కు ఉన్నతాధికారుల విజ్ఞప్తి
- కాలినడకన వెళ్లి చేతులెత్తి నమస్కారం
- ...సహకరించలేమన్న కార్మికులు

విశాఖపట్నం, మే 8 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం స్టీల్ ప్లాంటు పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. గత నెల 12వ తేదీ నుంచి అదానీ గంగవరం పోర్టులో సమ్మె కారణంగా బొగ్గు సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ఉత్పత్తి 80 శాతానికిపైగా పడిపోయింది. తక్షణమే బొగ్గు అందించకపోతే వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లడంతో పాటు తిరిగి కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై విశాఖ ఉక్కు అధికారుల సంఘం హైకోర్టును ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చినా జిల్లా యంత్రాంగం ఎటువంటి సహకారం అందించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకోవడం లేదు. అదానీ యాజమాన్యం ముందుకురావడం లేదు. కార్మికులు సమ్మె విరమించడం లేదు. కోర్టు ధిక్కారణ కేసు కూడా నమోదైంది. అయితే ఉత్తర్వులు, ఆదేశాలతో పనులు జరగవని గుర్తించిన స్టీల్‌ప్లాంటు ఉన్నతాధికారులు నేరుగా సమ్మె చేస్తున్న కార్మికులతోనే చర్చించాలని నిర్ణయించారు. ఈ మేరకు స్టీల్‌ప్లాంటు నుంచి సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులు సుమారుగా వేయి మంది బుధవారం ప్లాంటు దగ్గరున్న బాలచెరువు వెనుక గేటు నుంచి పోర్టు వరకు కాలినడకన వెళ్లి అక్కడ సమ్మె చేస్తున్న నిర్వాసిత కార్మికులను ... మిగతా 6వ పేజీలో



పోర్టు కార్మికులకు చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్న ఉక్కు ఉన్నతాధికారి

రేపే అప్పన్న నిజరూప దర్శనం

సింహాచలం, మే 8 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం శుక్రవారం జరగనుంది. చందనోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారి దర్శనాలను గురువారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేస్తారు. తరువాత దివిటీ సలామ్, దీపారాధన, మూర్తి కలశారాధన, రాత్రి ఆరాధనలు జరిపి సుమారు 11 గంటలకు పవళింపు సేవ చేసి కవాట బంధనం చేస్తారు. శుక్రవారం తెల్లవారుజామున 1 గంటకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొపుతారు. 1.30 గంటలకు ప్రత్యేక పూజలుంటాయి. తరువాత ఆలయ అర్చకులు ఏడాది పొడవునా స్వామివారిపై పూత గా ఉన్న శ్రీచందనోత్తరణను నోటికి గుడ్డలు కట్టుకుని వెండి బొరిగెలతో తొలగించి, ప్రభాత ఆరాధన చేస్తారు. తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ధర్మకర్త, వారి కుటుంబ సభ్యులకు తొలి దర్శనం, 4 వరకు ప్రభుత్వం తరపున, తిరుమల తిరుపతి దేవస్థానం వస్త్ర సమర్పణ, తెల్లవారుజామున 4 నుంచి భక్తులకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయి. ఉదయం 5 నుంచి 7 వరకు, మధ్యాహ్నం 12 గంటల వరకు స్లాట్లుగా రూ.1500 అతిశ్రీఘ్రదర్శనాలు కల్పిస్తారు. రాత్రి 8.30 గంటలకు గంగధార నుంచి శ్రీవైష్ణవ స్వాములతో సహస్ర ఘటాభిషేకం జరిపి మూడుమణుగుల తొలి విడత చందనం సమర్పిస్తారు. అనంతరం పవళింపు సేవ, కవాట బంధనం చేస్తారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ప్రలోభాలు

విశాఖపట్నం, మే 8: ఉత్తర నియోజకవర్గానికి చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఓటర్లను అధికారపార్టీ ప్రలోభపెడుతున్న ఆరోపణలు నెలకొన్నాయి. ఏయూ క్యాంపస్‌లో ఏర్పాటుచేసిన కేంద్రంలో బుధవారం ఉద్యోగులు బారులు తీరారు. ఈసందర్భంగా పోలింగ్ బూత్‌లను సందర్శించడానికి వచ్చిన ఉత్తర నియోజకవర్గ జైభారత్ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణను పలువురు తమను ప్రలోభపెడుతున్నట్టు దృష్టికి తెచ్చారు. తమకు 7670807303 నంబరు నుంచి ఫోన్‌చేసి కేకే రాజుకు ఓటువేయాలని ప్రలోభపెడుతున్నట్టు తెలిపారు. వెంటనే స్పందించిన జేడీ లక్ష్మీనారాయణ ఎలక్షన్ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా రెడ్‌క్రాస్ డే



చిన్నారులకు బహుమతులు అందిస్తున్న అతిథులు

మహారాణిపేట, మే 8: మహారాణిపేటలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వై శివనాంగేద్రరెడ్డి రెడ్ క్రాస్ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తలసీమియా సెంటర్ ద్వారా ఉచిత రక్త మార్పిడి చేసుకున్న చిన్నారులకు సంగీతం, నృత్యం, ఆటలు పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ మెంబర్లు ఎండీ రహ్మతుల్లా, అరుణజ్యోతి. డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ లక్ష్మి, పి. రవి కుమార్, ఎస్‌కేఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత, వీఎస్ఆర్ గ్రూపు అధినేత టీడీపీలో చేరిక



డీఎస్ రెడ్డికి కండువావేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ

మహారాణిపేట, మే 8: వైఎస్ కుటుంబానికి విధేయుడు, సచివాలయ కార్యదర్శుల సంఘ నాయకుడు, విశాఖ పోర్టు కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తున్న వీఎస్ఆర్ గ్రూపు కంపెనీల అధినేత ద్వారకానాథ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి ఎం శ్రీభరత్ , జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ తదితరులు సమక్షంలో ఆయన ఆ పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్‌రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చక తాను పార్టీ మారినట్టు చెప్పారు. వైసీపీ పాలనలో అక్రమాలు, ఇసుక తవ్వకాలతోపాటు ప్రజలకు వేధింపులు ఎక్కువైనట్టు ఆరోపించారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో తనకు ఎంతో నచ్చిందని, చంద్రబాబు పాలన ప్రజలకు ఎంతో సంతోషం కలిగించేలా ఉంటుందని భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగమ్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు.



సిద్ధార్థనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, పశ్చిమ అభ్యర్థి గణబాబు

డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దుతా

» టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

ఆర్పీపేట (కంచరపాలెం), మే 8: వైసీపీ పాలనలో డ్రగ్స్‌కు నిలయంగా మారిన విశాఖను డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దుతానని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. 57వ వార్డు సిద్ధార్థనగర్‌లో బుధవారం ఆయన టీడీపీ పశ్చిమ అభ్యర్థి గణబాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ అరాచకాలపై ప్రశ్నించే వారిపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం పరిపాటిగా మారాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. పెంటకోట అజయ్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులుపాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలి

కంచరపాలెం: రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని శ్రీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ 48వ వార్డులో ఉత్తర బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ కార్పొరేటర్ గంకల కవితా అప్పారావు, టీడీపీ నాయకుడు గొర్లె అప్పారావు ఆధ్వర్యంలో వేలాది మందితో ఇందిరానగర్-2 నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనతో రాష్ట్ర ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆర్థిక పరిస్థితి దిగజారి ప్రజలపై అప్పుల భారం పెరిగిందన్నారు. ఈ సారి మళ్లీ వైసీపీకి అధికారం ఇస్తే ప్రజలు జీవనమే కష్టమైపోతోందన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా కొండవాలు ప్రాంతం పసుపుమయంగా మారింది.



కూటమి నేతల ఆధ్వర్యంలో ఇందిరానగర్‌లో భారీ ర్యాలీ

వైసీపీ పాలనలో జనజీవనం అస్తవ్యస్తం

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు » వార్డుల్లో విస్తృత ప్రచారం



44వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న విష్ణుకుమార్‌రాజు



మురళీనగర్‌లో ప్రచారంచేస్తున్న విష్ణుకుమార్‌రాజు సతీమణి సీతాసుజాత

అక్కయ్యపాలెం మే 8: వైసీపీ ప్రభుత్వంలో ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని ఉత్తరం వైసీపీ అ భ్యర్థి విష్ణుకుమార్‌రాజు అన్నారు. 44వ వార్డులో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోయిలాడ వెంకటష్ ఆధ్వ ర్యంలో అబిద్‌నగర్, ఎంటీసీ పాలెం ఏరియాల్లో విష్ణుకుమార్ రాజు ప్రచారం చేపట్టారు. టీడీపీ విశా ఖ ఎంపీ అభ్యర్థి ఎం.భరత్‌ను, తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ప్రెసిడెంట్ కాళ్ల గౌరీశంకర్ నాయుడు, జనసేన వార్డు ప్రెసిడెంట్ పరమేష్, బీజేపీ అధ్యక్షులు రఘునాథ్, నాయకులు రామరాజు, మళ్ల లక్ష్మి, రెడ్డి పుష్పలత పాల్గొన్నారు.లలితానగర్‌లో లలితాదేవి ఆలయంను విష్ణుకుమార్ రాజు దర్శించుకున్నారు.ఎస్.నానాజీ, కె. కుమార్, ఎం. కిషోర్, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ గెలుపునకు సహకరించాలని విష్ణుకుమార్ రాజుకుమార్తె శ్యామలాదీపిక కోరారు. ఇంటింటికి వెళ్లి కూటమి పథకాలను వివరించారు.

మురళీనగర్; కూటమి అభ్యర్థుల గెలిపించాలని ఉత్తరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు సతీమణి సీతా సుజాత పేర్కొన్నారు. 50వవార్డులో టీడీపీ అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆమె విస్తృతంగా ప్రచారం చేశారు. ముందుగా వైశాఖీ స్పోర్ట్సు పార్కులోని వనితా వాకర్స్‌క్లబ్ సభ్యులను సీతాసుజాత కలిసి కూటమికి మద్దతివ్వాలని ఆమె కోరారు. ప్రధాని మోదీ స్వయంగా ఏపీలో జరుగుతున్న అవకతవకల పరిపాలన, భూ కబ్జాలు, అవినీతిపై మాట్లాడుతుండటాన్ని ప్రజలంతా విజ్ఞతతో గమనించాలని ఆమె కోరారు. దేశాన్ని సుస్థిరంగా నడుపుతున్న ప్రధాని మోదీ, నాయకత్వంలో అనుభజ్ఞులైన నారా. చంద్రబాబు కూటమి గెలుపుతో రా ష్ట్రం అభివృద్ధిచెందుతున్నారు. ప్రచారంలో బి.ఎస్.ఎన్.వర్మ, హేమ, బీజేపీ నేత వీఆర్‌కే .రాజుపాల్గొన్నారు.



వంశీకి మద్దతు తెలుపుతున్న యువకులు



31వ వార్డులో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ సతీమణి పద్మజ

కూటమికి అధికారంతోనే యువతకు ఉపాధి

» సౌత్ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

పూర్ణామార్కెట్, మే 8: రాష్ట్రంలో కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గ్రేటర్ 39వ వార్డులో యువకులు ఆయన సమక్షంలో బుధవారం జనసేన పార్టీ తీర్థపుచ్చుకున్నారు. ఈసందర్భంగా వంశీ మాట్లాడూ, వైసీపీ పాలనలో యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్, డిగ్రీ పట్టా పొందిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. కూటమి మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, స్థానిక సంస్థల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా తిక్కాడ చంటి నేతృత్వంలో పైడిరాజు, అమర్నాథ్, అమ్మోరు, రాజు, ముత్యాలు, భార్గవ్, దినేష్, బ్రహ్మజీ, చందు, లోకేష్, ఈశు, రోహిత్, అవినాష్, సంయుక్త, ధనుష్, వెంకటేష్ తదితరులకు వంశీ కండువా లు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తాతారావు, ప్రణీత్, చందుతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అల్లిపురం: వంశీకృష్ణ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం 32వ వార్డు కార్పొరేటర్, జనసేన నాయకులు కందుల నాగరాజుతో కలసి వంశీకృష్ణ వార్డులోని బీమ్‌నగర్, పూతివారిమన్యం, అస్పాంగార్డెన్స్, అమ్మవారివీధి, జై లు రోడ్డుతదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. వంశీకృష్ణ మాట్లాడుతూ వైసీపీకి ఓటు వేస్తే మన భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు.

ముస్లింల మద్దతు

డాబాగార్డెన్స్: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం రామకృష్ణజంక్షన్ స్క్రాప్ యూనియన్ మైనార్టీస్ నాయకులు వంశీకృష్ణకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలోని రెండుసార్లు వాసుపల్లికు అవకాశం ఇచ్చినా తమకు ఏమీ ఉపయోగ పడలేదన్నారు. ఈస్థితిలో వంశీకృష్ణ శ్రీనివాస్‌కు మద్దతిస్తున్నట్టు చెప్పారు. అబ్దుల్ షఫీ మాట్లాడుతూ తాము లీజులకు తీసుకున్న షాపులను వాసుపల్లి గణేష్‌కుమార్ అన్యాయంగా కూల్చివేశారన్నారు. మత్స్యకారుల బోట్లు దగ్ధమైనప్పుడు వాసుపల్లి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. సమావేశంలో ఎండీ హీరా, అబ్దుల్ గఫార్, ముజీబ్‌ఖాన్, ఎస్‌కే హబీబ్, ఫహీం భాయ్, అబ్దుల్ రహీం, మౌలానాబాయ్, సయ్యద్ సలీం, అబ్దుల్ సమాద్, అన్నూ, ఎండీ గౌస్,ఎండీ యాసీన్, గౌస్, వలి, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

31వ వార్డులో వంశీకృష్ణ సతీమణి ప్రచారం

డాబాగార్డెన్స్: 31వ వార్డులో గొల్లలపాలెంలో ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజ ప్రచారం నిర్వహించారు. వంశీకృష్ణకు గాజుగ్లాస్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. జనసేన వార్డు ప్రెసిడెంట్ కొల్లూరు రూప, టీడీపీ వార్డు ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

» నార్త్ వైసీపీ అభ్యర్థి కేకే రాజు భరోసా

మర్రిపాలెం, మే 8: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ఓటర్లకు విన్నవించారు. బుధవారం 53వ వార్డు పరిధి మర్రిపాలెం శివనగర్ , నరేంద్రనగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేయనుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడుగుజ్జు వెంకటరెడ్డి, వీఎంఆర్డీఏ చైర్మన్ చంద్రమౌళి పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, మే 8: అక్కయ్యపాలెం సెలబ్రేషన్స్ హోటల్లో వైసీపీ నేత మల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళా ఆత్మీయ సమావేశం నిర్వహిచారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కలిపిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.సుశీల పాల్గొన్నారు.

సీతమ్మధార: నక్కవానిపాలెంలో సీ అపార్టుమెంట్‌లో స్థానిక వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకేరాజు పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు, మహిళలను, వృద్ధులకు, విద్యార్థులకు కల్పించిన పథకాలను దృష్టిలో పెట్టుకుని వైసీపీకి ఓటు వేయాలని కోరారు. మురళీకృష్ణ రెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



కేకే రాజుకు వెంకటేశ్వరస్వామి మెమెంటోను ఇస్తున్న మహిళలు

వైసీపీలోకి యువత చేరడం శుభ పరిమాణం..

వైసీపీలో యువత చేరడం శుభ పరిణామమని కేకే రాజు పేర్కొన్నారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ 50వ వార్డుకు చెందిన పూజారి అమరనాథ్, 53వ వార్డునుంచి స్టార్ యూత్ ఆధ్వర్యంలో పలువురు యువకులు కేకే రాజు సమక్షంలో వైసీపీలో చేరారు. ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, నాయకులు జీవి రవిరాజు,, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. సీతమ్మధారలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిక్కు కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో కేకేరాజు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నగర అధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి పాల్గొన్నారు.

మాధవధార; వైసీపీ పాలనలో సంక్షేమం సాధ్యమని కేకే రాజు పేర్కొన్నారు. మురళీనగర్ కేరళ కళాసమితి ఫంక్షన్ హాల్‌లో జరిగిన యాత, శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జగన్ విజయానికి చేయి చేయి కలపాలని అన్నారు. ఈ సమావేశంలో కుల పెద్దలు కేకే రాజును సన్మానించారు.



సీతమ్మధారలో యువకులతో కేకే రాజు

ఏయూలో ఈవీఎంల భద్రతపై పునఃపరిశీలించండి

» ఆర్వోకు విశాఖ లోక్‌సభ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ ఫిర్యాదు

విశాఖపట్నం, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎంతో చరిత్ర ఉన్న ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రస్తుతం కీలక పదవుల్లో ఉన్న కొంతమంది అధికారులు అధికార వైసీపీకి అనుకూల వ్యక్తులుగా ముద్రపడ్డారని, ఈ నేపథ్యంలో ఎన్నికల అనంతరం ఈవీఎంలు ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరచడం సరికాదని విశాఖ పార్లమెంటు టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రస్తుత ఉపకులపతికి వైసీపీతో బలమైన సంబంధాలున్నాయనే ప్రచారం ఉందని, ఈ పరిస్థితుల్లో ఏయూలో ఈవీఎంల భద్రతపై పునరాలోచించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీకి అనుకూల వ్యక్తిగా ముద్రపడిన ఉప కులపతి, ఇతర అధికారులు వర్సిటీలో భద్రపరిచిన ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏయూ వీసీ, ఇతర వైసీపీ అను కూల అధికారులను ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఏయూ తో సంబంధాలు లేకుండా తప్పించాలని, ఈ మేరకు ఎన్నికల సంఘానికి నివేదించాలని ఫిర్యాదులో కోరారు.

జగన్‌కు స్టీల్‌ప్లాంట్‌పై మాట్లాడే హక్కులేదు: జనసేన

సీతంపేట, మే 8: విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మాట్లాడే నై తిక హక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేదని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. బుధవారంవిలేకరులతో మాట్లాడుతూ గాజువాక సభలో జగన్ వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు ఓటు వేస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుందని, కూ టమి అ భ్యర్థులకు ఓటు వేస్తే ప్రైవేటీకరణ అనుకూలంగా ఉంటుందని ప్రకటించడం ప్రజలు, స్టీల్‌ప్లాంట్‌పై కపటప్రేమను చూపించడ మేనన్నారు.

పరిశ్రమలపై జగన్నాటకం!!

... 5వ పేజీ తరువాయి

నిమిషంలో అడ్డంకులు సృష్టించారు. వారితో డీల్ ఎక్కడ చెడిందో తెలియదుగానీ ఈ కేసుపై ఇప్పటివరకూ పోలీసులు చార్జిషీట్ ఫైల్ చేయలేదు. కోర్టులో నడుస్తున్న ఈ కేసు ముగిస్తే తప్ప..ఆ సంస్థ ఇక్కడి నుంచి శ్రీసిటీకి తరలి వెళ్లలేదు. ప్రమాదం జరిగిన మొదటిరోజు నుంచి ఇప్పటివరకు ఈ సంస్థకు సంబంధించిన అన్ని నిర్ణయాలు సీఎంవో ఆదేశాల మేరకే జరిగాయి. అక్కడి నుంచి సరైన ఆదేశం అందకే చార్జిషీట్ వేయలేదని, ఇది కావాలనే చేసిందేనని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. పోలీసులు చార్జిషీట్ వేస్తే...కేసు ముగిసిపోయి ఆ సంస్థ ఇక్కడి నుంచి శాశ్వతంగా వెళ్లిపోతుంది. విశాఖ ప్రజలకు బాధ తప్పుతుంది. కానీ జగన్ నిర్ణయం కారణంగా దానికి అడ్డంకులు ఏర్పడ్డాయి.

జింక్ భూముల అభివృద్ధికి విఘాతం

విశాఖపట్నంలో హిందూస్థాన్ జింక్ సంస్థ కొన్ని దశాబ్దాల క్రితం మూతపడింది. అందులో వాటాలన్నీ చేతులు మారాయి. వేదాంత కంపెనీ అందులో అధిక వాటా దక్కించుకుంది. మింది, చుక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో సుమారుగా 350 ఎకరాల భూములను అభివృద్ధి చేయడానికి తెలుగుదేశం హయాంలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ఎంవోయూ చేసుకుంది. ఆ తరువాత రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేసి అమ్మకానికి పెట్టింది. అందులో కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టింది. ఆ భూముల విలువ రూ.3,500 కోట్లు. ఆ సంస్థ ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చి ఉంటే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించేవి. కానీ జగన్ ప్రభుత్వంతో సరైన డీల్ కుదరకపోవడంతో వారికి అనుమతులు రాలేదు. దాంతో ఆయా ప్రాంతాల యువతకు ఉపాధి లేకుండా పోయింది.

నగరానికి నీటి గండం

... 5వ పేజీ తరువాయి

నుంచి తీసుకువస్తున్నారు. ఇదిలావుండగా గత ఏడాది వర్షాభావం కారణంగా రిజర్వాయర్లలో ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. దీనికితోడు ఈ ఏడాది వేసవి సీజన్ ముందుగానే ప్రారంభమవ్వడం, ఎండలు తీవ్రంగా ఉండడంతో రిజర్వాయర్లలో నీటి మట్టాలు కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. నగరానికి ప్రధాన నీటి వనరుగా గుర్తింపుపొందిన ఏలేరు రిజర్వాయర్‌లో నీటిమట్టం డెడ్ స్టోరేజీకి పడిపోవడంతో గ్రావిటీ ద్వారా నీరు కాలువలోకి ప్రవహించడం లేదు. దీంతో జీవీఎంసీ అధికారులు పది మోటార్లను ఏర్పాటుచేసి రిజర్వాయర్‌లోని నీటిని కాలువలోకి పంపింగ్ చేయిస్తున్నారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం కనిష్ఠ స్థాయి 71.5 మీటర్లు కాగా, ప్రస్తుతం 69.09 మీటర్లకు తగ్గిపోయింది. పరిస్థితి మరో నెలరోజులుపాటు ఇలాగే కొనసాగితే నీటి మట్టం మరింతగా తగ్గిపోవడం ఖాయమని జీవీఎంసీ అధికారులు ఆందోళన చెందుతున్నారు. 66 మీటర్లకు నీటిమట్టం చేరితే రెండు స్థాయిల్లో నీటిని పంపింగ్ చేయాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

నగరంలో మొదలైన తాగునీటి కష్టాలు

ఏలేరు రిజర్వాయర్ నుంచి గతంలో కాలువ ద్వారా 300 క్యూసెక్కులు నీరు నగరానికి చేరితే ఇప్పుడు పంపింగ్ కారణంగా 150 క్యూసెక్కులకు తగ్గిపోయింది. దీంతో గోదావరి నది నుంచి కాటేరు వద్ద మరో 100 క్యూసెక్కులు వరకూ నీటిని పంపింగ్ చేసి ఏలేరు కాలువ ద్వారానే నగరానికి తరలిస్తున్నారు. ఏలేరు కాలువ ద్వారా నగరానికి చేరుతున్న నీరు 50 క్యూసెక్కులు వరకూ తగ్గిపోతున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం నగరంలో నీటి సరఫరాపై పడుతోంది. పరిశ్రమలకు కేటాయింపులు తగ్గించి ప్రజల తాగునీటి అవసరాలకు కేటాయింపు పెంచినప్పటికీ గతంలో మాదిరిగా సరఫరా చేయడానికి కొరత ఏర్పడుతోంది. దీంతో జీవీఎంసీ అధికారులు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతానికి సరఫరాను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పీఎం పాలెంలో ఏదో ఒక ప్రాంతానికి నిత్యం నీటి సరఫరా నిలిచిపోతోంది. గత రెండు రోజులుగా శివాజీపాలెం, మద్దిలపాలెం ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. అయితే జీవీఎంసీ అధికారులు మాత్రం నీటి కొరత ఉందని కాకుండా...పైప్‌లైన్ పగిలిపోవడం, లీకేజీలు, డ్రైనేజీ నీరు పైప్‌లైన్‌లోకి కలిసిపోతుండడం వంటి సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్లే సరఫరాకు అంతరాయం కలుగుతోందని చెబుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వేసవి ఇంకా రెండు నెలలుపాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు ఒక వైపు హెచ్చరిస్తుండడం భవిష్యత్తులో నీటి కష్టాలు తప్పవనే ఆందోళన నగరవాసుల్లో వ్యక్తమవుతోంది. ఏలేరుతోపాటు తాటిపూడి రిజర్వాయర్ కూడా డెడ్ స్టోరేజీకి చేరుకుంటే నగరంలో కొళాయిల ద్వారా రోజువిడిచి రోజు నీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని జీవీఎంసీ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

చందనోత్సవం టికెట్లు పక్కదారి

... 5వ పేజీ తరువాయి

ఎస్‌బీఐ, యూబీఐ బ్యాంకుల్లో వేయి రూపాయల టికెట్ల విక్రయానికి ఏర్పాట్లు చేశారు. బుధవారం 700 టికెట్లు అమ్మాలని ఆదేశించారు. బ్యాంకు సిబ్బంది విక్రయించేలోపు ఏఈఓ కల్పించుకొని వాటిని పక్కదోవ పట్టించారు. టికెట్లు అయిపోయాయని ప్రకటించారు. గత ఏడాది ఒక ఏఈఓ ఇలా పక్కదోవ పట్టించిన టికెట్లను బ్లాకులో అమ్ముకున్నారు. విచారణ చేసినా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. దాంతో దేవస్థానం సిబ్బంది తప్పు చేసినా ఎవరూ ఏమీ చేయరనే ధీమాతో వందలాది టికెట్లను పక్కదోవ పట్టిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో అమ్ముతున్నాం: శ్రీనివాసమూర్తి, ఈఓ

నిజరూప దర్శనం టికెట్లు రూ.1,500 విలువైనవి 5 వేలు ముద్రించాం. వేయి టికెట్లు ఆన్‌లైన్‌లో విక్రయించాం. 2,400 టికెట్లు ఈఓ ద్వారా దాతలు, దేవదాయ శాఖకు కేటాయించారు. మరో వేయి టికెట్లు దేవస్థానానికి సేవలు అందిస్తున్న వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు కేటాయించాం. గురువారం కూడా మరో 300 టికెట్లు ఆన్‌లైన్‌లో విక్రయించనున్నాం.

విచారణ చేస్తాం: మల్లికార్జున, కలెక్టర్

సింహాచలం బ్యాంకుల్లో బుధవారం టికెట్లు విక్రయించకుండా పక్కదోవ పట్టించిన ఏఈఓపై విచారణ చేస్తామని కలెక్టర్ మల్లికార్జున తెలిపారు.

భారీగా ఉద్యోగుల ఓటింగ్

... 5వ పేజీ తరువాయి

ఓటింగ్ ముగిసింది. అయితే అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి గురువారం ఆయా ఆర్వో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నారు.

1,428 మంది హోమ్ ఓటింగ్

వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించే ప్రక్రియ బుధవారం కొనసాగింది. బుధవారం సుమారు 450 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. గత రెండు రోజుల్లో కలిపి 1,428 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. గురువారం కూడా హోమ్ ఓటింగ్ కొనసాగుతుంది.

విశాఖ ఉక్కును కాపాడండి..!

... 5వ పేజీ తరువాయి

కలిశారు. పోర్టు నుంచి బొగ్గు తరలించడానికి సహకరించాలని, లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న ప్లాంటును కాపాడాలని చేతులెత్తి వేడుకున్నారు. అభ్యర్థించారు. దీనికి పోర్టు కార్మికులు నిరాకరించారు. తాము పోర్టు కోసం ఇళ్లను, గ్రామాలను త్యాగం చేశామని, న్యాయం జరగలేదని, కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు బొగ్గును తరలించడానికి అంగీకరించబోమని తెగేసి చెప్పారు. దాంతో అధికారులు నిరాశతో వెనుదిరిగారు. ఈ విషయం తెలిసి సీఎండీ అతులభట్ జిల్లా అధికారులైన కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు లేఖ రాశారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, బొగ్గు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

గెలుపే ధ్యేయంగా వైసీపీ శ్రేణులు పని చేయాలి

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్ ప్రభుత్వానిదే..

పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



సీతారామరాజునగర్‌లో ఆనంద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహిళలు

ఎన్.ఎ.డి.జంక్షన్, మే 8: సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఐదు రోజులే సమయం ఉన్నందున నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో గెలుపే ధ్యేయంగా పని చేయాలని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. 90వ వార్డు పరిధి ఏపీఎస్ఈబీ కాలనీ సమీపంలోని సీతారామరాజునగర్ కాలనీవాసులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేసిన అభివృద్ధి పనులను, పథకాలను వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలను అందించడం జరిగిందని ఆనంద్‌కుమార్ అన్నారు. తాను 'పశ్చిమ' సమ్వయకర్తగా ఉన్నప్పుడే కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, అందువల్ల ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస రాజు, నమ్మి శ్రీను, ప్రసాద్‌రెడ్డి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: వైసీపీ విజయంతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి అన్నారు. కొత్త నక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే విశ్వబ్రాహ్మణుల సమస్యలను దశల వారీగా పరిష్కారిస్తామన్నారు. బ్రహ్మంగారి గుడి వద్ద రిటెయినింగ్ వాల్, మెట్ల మార్గం, సామాజిక భవనం నిర్మాణం చేపడతామన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందిస్తామని పేర్కొన్నారు. అందువల్ల ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ సురేశ్, విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా 62వ వార్డులో పీలా రమాకుమారి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసీపీ మేనిఫెస్టో కరపత్రాలు అందజేసి ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పీలా రమాకుమారి

ఆనంద్‌కుమార్‌కు మద్దతుగా 'బెహరా' ప్రచారం

గోపాలపట్నం: వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా పార్టీ గోపాలపట్నం మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు 92వ వార్డు పరిధిలోని నందమూరినగర్‌లో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఆనంద్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి పనులను, వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీరాణిని గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తా

బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్



వేదికపై సీఎం రమేశ్, పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

పెందుర్తి/వేపగుంట, మే 8: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింహాచల దేవస్థాన పరిధిలోని పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. ప్రముఖ పారిశ్రామివేత్త, బాలాజీ విద్యాసంస్థల అధినేత మండవ రవి కుమార్ ఆధ్వర్యంలో 93వ వార్డు పరిధి బాలాజీ గార్డెన్స్‌లో బుధవారం పెందుర్తి నియోజకవర్గ కూటమి నేతలతో జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు, సీఎం రమేశ్‌లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రమేశ్ మాట్లాడుతూ పంచగ్రామాల సమస్య పరిష్కారం విజనరీ నేత చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఐదేళ్లుగా అరాచక పాలన సాగిస్తున్న వైసీపీకి ప్రజలందరూ చరమ గీతం పాడాలన్నారు. కులాల చిచ్చుతో ప్రజలను విభజించి పాలన సాగించిన జగన్‌కు అన్ని కులాల వారు ఏకమై తగిన బుద్ధి చెప్పాలన్నారు. పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో వైసీపీలో వణుకు పుట్టిస్తుందన్నారు. టీడీపీ జిల్లా ఇన్‌చార్జి గండి బాబ్జి మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు జగన్ పక్కా ప్లాన్ చేశారన్నారు. అనంతరం సీఎం రమేశ్, పంచకర్లను మండవ రవికుమార్ సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సేనాపతి శంకరరావు, రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ రెడ్డి నారాయణ రావు, బీజేపీ ఇన్‌చార్జి గొర్లె రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టోతో జగన్‌కు వణుకు: 'పంచకర్ల'



పులగాలిపాలెంలో మాట్లాడుతున్న పంచకర్ల

పెందుర్తి: కూటమి మేనిఫెస్టో చూసి సీఎం జగన్‌కు వణుకు పుట్టిందని, ఏపీ హ్యాపీగా ఉండాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పాపయ్యరాజుపాలెం, రాజయ్యపేట, సరిపల్లి, జంగాలిపాలెం, కరకవానిపాలెంలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. అడుగడుగునా ఆయనకు స్థానికులు పూలమాలలు వేసి హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ ఐదేళ్ల అరాచక పాలన సాగించిన జగన్‌కు ఇవే ఆఖరి ఎన్నికలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతుందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆరు నెలల్లో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి నారాయణరావు, కంచిపాటి మధు, పిన్నింటి పార్వతి, కరక దేవుడు, గొర్లె రామకృష్ణ జగన్నాథం, జి.నరసింగరావు, గొర్లె రమేశ్, శివ, ఎ.అప్పారావు, ఎం. రవి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎన్ఎస్‌టీఎల్‌లో నేషనల్ టెక్నాలజీ డే వేడుకలు

గోపాలపట్నం, మే 8: ఎన్ఎస్‌టీఎల్‌లో గురువారం నుంచి మూడు రోజుల పాటు నేషనల్ టెక్నాలజీ డే వేడుకలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఎన్ఎస్‌టీఎల్ టెక్నాలజీకి సంబంధించి మల్టీమీడియా ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పలు విద్యా సంస్థలకు చెందిన 150 మంది విద్యార్థులు తమ నమూనా ఆవిష్కరణలతో పోటీ పడ్డారు. ఇందులో 50 నమూనాలను ఎన్ఎస్‌టీఎల్ బృందం ఎంపిక చేసింది. వీటిని ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నారు.

'అవినీతి వైసీపీకి గుణపాఠం చెప్పాలి'

అగనంపూడి, మే 8: రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు దోచుకున్న వైసీపీకి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని 79వ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన ప్రశాంత్ నగర్, శ్రీనివాస్‌నగర్, పరిసర ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి, వైసీపీ అవినీతి గురించి వివరించారు. టీడీపీ గాజువాక అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావును, విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఎం.శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు మేడిశెట్టి విజయ్, కె.జగదీశ్, సత్యారావు, జి.వెంకటరావు, బుల్లెట్ రాజు, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్:** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు:** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం:** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి:** వెంకటేశ్వర.
- **రత్నం:** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది:** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్:** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్:** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్:** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 21, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 20, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళదుంపలు 26, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 30, బరబాటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 42, కీరదోస 28, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడుచిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్		
రైతు ధర	--	133
ఫారం ధర	--	153
విత్ స్కిన్	--	276
స్కిన్‌లెస్	--	286

'పశ్చిమ' ఓటర్లు 2,13,439 మంది

మహిళలే అధికం..వారు 1,08,226..

పురుషులు 1,05,202 మంది, ఇతరులు పదకొండుగురు

మల్కాపురం, మే 8: విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 2,13,439 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 1,08,226 మంది, పురుషులు 1,05,202, ఇతరులు 11 మంది ఉన్నారు. పురుషులు కన్నా మహిళలే 3,024 మంది అధికంగా ఉన్నారు. కాగా నియోజకవర్గంలో మొత్తం 222 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. 'పశ్చిమ' పరిధిలో 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92 వార్డులు (మొత్తం 14) ఉన్నాయి. వార్డుల వారీగా ఓటర్ల వివరాలివి..

- 40వ వార్డులో మొత్తం 5,391 మంది ఓటర్లకు గాను పురుషులు 2,693 మంది, మహిళలు 2,698 మంది ఉన్నారు. ఇక్కడ ఆరు పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.
- 52వ వార్డులో మొత్తం 16,228 మంది ఓటర్లలో పురుషులు 8,081, మహిళలు 8,147 మంది ఉండగా, 16 బూత్‌లు ఉన్నాయి.
- 56వ వార్డులో 16,201 మంది ఓటర్లకుగా పురుషులు 7,802, మహిళలు 8,397, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఈ వార్డులో 22 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.
- 57వ వార్డులో 19,457 మంది ఓటర్లకు గాను పురుషులు 9,571, మహిళలు 9,883 మంది, ఇతరులు ముగ్గురు ఉన్నారు. ఇక్కడ 22 బూత్‌లు ఉన్నాయి.
- 58వ వార్డులో 14,220 మంది ఓటర్లలో 7,002 మంది పురుషులు, 7,217 మంది మహిళలు, ఇతరులు ఒకరు ఉన్నారు. పోలింగ్ బూత్‌లు 14 ఉన్నాయి.
- 59వ వార్డులో 18,339 ఓటరక్లు గాను పురుషులు 9,075, మహిళలు 9,264 మంది ఉన్నారు. ఈ వార్డులో 17 బూత్‌లు ఉన్నాయి.
- 60 వార్డులో 16,523 మంది ఓటర్లలో పురుషులు 8,261, మహిళలు 8,258 మంది, ఇతరులు నలుగురు ఉన్నారు. ఇక్కడ 16 బూత్‌లు ఉన్నాయి.
- 61వ వార్డులో 14,489 మంది ఓటర్లలో పురుషులు 7,052, మహిళలు 7,436 మంది, ఇతరులు ఒకరు ఉన్నారు. ఈ వార్డులో 15 బూత్‌లు ఉన్నాయి.
- 62వ వార్డులో 14,509 మంది ఓటర్లకు గాను పురుషులు 7,222 మంది, మహిళలు 7,287 మంది, 14 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.
- 63వ వార్డులో 8,750 మంది ఓటర్లలో పురుషులు 4,313, మహిళలు ఓటర్లు 4,437 మంది, పోలింగ్ బూత్‌లు పది ఉన్నాయి.
- 89వ వార్డులో 14,414 మంది ఓటర్లకు గాను పురుషులు 7,074, మహిళలు 7,340 మంది, 12 బూత్‌లు ఉన్నాయి.
- 90వ వార్డులో 16,888 మంది ఓటర్లలో పురుషులు 8,489 మంది, మహిళలు 8,399 మంది, 17 బూత్‌లు ఉన్నాయి.
- 91వ వార్డులో 17,821 మంది ఓటర్లకు గాను పురుషులు 8,676, మహిళలు 9,145 మంది, బూత్‌లు 19 ఉన్నాయి.
- 92వ వార్డులో 20,209 మంది ఓటర్లలో పురుషులు 9,891, మహిళలు 10,318 మంది, పోలింగ్ బూత్‌లు 22 ఉన్నాయి.

జగన్ పాలన అంతమే దళితుల లక్ష్యం

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పెంటారావు

గాజువాక, మే 8: వైసీపీ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన దళితులను సీఎం జగన్ పట్టించుకోకుండా మోసం చేశారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు అన్నారు. ఇక్కడి టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలన అంతమే దళితుల లక్ష్యం కావాలన్నారు. వైసీపీ హయాంలో దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీపై చర్యలు లేవని, ఓ డాక్టర్‌ను హింసించి చంపారని, కోడి కత్తి కేసులో అమాయకుడైన యువకుడిని ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో దళితులపై నిత్యం దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదోవ పట్టించారని ఆయన మండిపడ్డారు. గాజువాక వచ్చిన జగన్ ఇక్కడి సమస్యలపై మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ప్రముఖ న్యాయవాది వెన్నెల ఈశ్వరరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుకరణకు సంబంధించి జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఉక్కు పరిరక్షణే ధ్యేయంగా ముందకు సాగుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.నాగమణి, వసంత అప్పారావు, సన్యాసిరావు, పాలవెల్లి పాల్గొన్నారు.



మల్కాపురంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

నూతన ఓటర్లందరూ కూటమి అభ్యర్థులను గెలిపించండి

టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్

మల్కాపురం, మే 8: కొత్తగా ఓటు హక్కు పొందిన వారితో పాటు ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులకు వేసి గెలిపించవలసిందిగా తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ కోరారు. మల్కాపురం మరిడిమాంబ కల్యాణ మండపంలో బుధవారం రాత్రి నూతన ఓటర్లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వైసీపీ వల్ల అన్ని వర్గాల వారికి నష్టమే తప్ప ఎంత మాత్రం ప్రయోజనం ఉండదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఏ విధంగాను అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అరాచక పాలనకు అందరూ చరమగీతం పాడాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డులకు చెందిన కూటమి నాయకులు విశ్వనాథుల దినకర్, జయశంకర్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికుల సంక్షేమమే ధ్యేయం

వీవీ వామనరావు వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీవీ వామనరావు

సిరిపురం, మే 8: ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదని వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీవీ వామనరావు విమర్శించారు. బుధవారం ఆయన హోటల్ మేఘలయాలో విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు.

ఈ మేరకు తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ప్రతి నెల 1న ఉద్యోగులకు జీతం, పించన్‌దారులకు పించన్ రావడం లేదన్నారు. ఐఆర్ 27 శాతం ఇస్తే ఫిట్‌మెంట్ 23 శాతం ఇచ్చారన్నారు. ఈవిధానాన్ని దేశంలోనే తొలిసారిగా జగన్ అమలు చేశారని విమర్శించారు. 2021ఏప్రిల్ నుంచి 2022 డిసెంబరు వరకు 21 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, 2018 జూలై నుంచి ఇప్పటివరకు రావల్సిన డీఏ బకాయిలు ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి, పించన్‌దారుల్లో అసంతృప్తి నెలకొందన్నారు. అలాగే ఉద్యోగుల ఆస్పత్రి బిల్లులు చెల్లించడం లేదని, ఈహెచ్ఎస్ కార్డులు ఉన్నా.. ఫలితం ఉండడం లేదన్నారు. కనీసం మృతి చెందిన వారికి దహన ఖర్చులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా ఇచ్చే ఆర్జిత సెలవుల నగదు వేయడంలోనూ జాప్యం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు రిటైర్డ్ ఉద్యోగులు ఎం. హనుమంతురావు, పి. రామారావు ఉన్నారు.



88వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

'సూపర్ సిక్స్'తో ప్రజల జీవితాల్లో వెలుగులు

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, మే 8: పేదల జీవితాల్లో సూపర్ సిక్స్ పథకాలతో వెలుగులు నిండుతాయని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 88వ వార్డు పరిధి దువ్వాడ, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, సంధ్యానగర్, తలారివానిపాలెంలలో బుధవారం సాయంత్రం ఆయన కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఒక్క చాన్స్ ఇస్తేనే సీఎం జగన్ అన్ని వర్గాల వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత లేని ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతోనే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. వైసీపీ హయాంలో విశాఖ డ్రగ్స్, మాదకద్రవ్యాలకు అడ్డాగా మారడంతో పాటు యువతులు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తనను ఎమ్మెల్యేగా, విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జనసేన గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపే మనందరం ధ్యేయం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్లూరు సూర్యనారాయణ, కాదా శ్రీను, వేగుంట శ్రీను, గణపతి, యు.శ్రీనివాసరావు, ఇందల రమణ, రామారావు, ఎర్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడలో 'పల్లా' ఇంటింటి ప్రచారం

పెదగంట్యాడ: సూపర్ సిక్స్ పథకాలతో పాటు కూటమి మేనిఫెస్టోతో ప్రజలందరికీ మేలు చేకూరుతుందని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. పెదగంట్యాడ నిర్వాసిత కాలనీలు నెల్లిముక్కు, సీతానగరం, సీకువానిపాలెం, దొమ్మేటిదొడ్డి, దుర్గవానిపాలెం, సిద్దేశ్వరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు మేలు చేకూర్చే పథకాలను అమలులోకి తెస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు పులి వెంకట రమణారెడ్డి, ముసలయ్య, కోన చినఅప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డు రామ్‌నగర్‌లో..

అక్కిరెడ్డిపాలెం: ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాలా చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 68వ వార్డు పరిధి రామ్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గాజువాకను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా నన్నారు. కార్యక్రమంలో నాయకులు సర్వసిద్ధి అనంత లక్ష్మి, ఈటి శ్రీను, శీరం రాజేశ్, జి.నరసింహమూర్తి, ఎ.జయలక్ష్మి, ఎం.షాలిని, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.



పెదగంట్యాడ నిర్వాసిత కాలనీలో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

వైసీపీ రాక్షస పాలనకు బుద్ధి చెప్పాలి

తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్



ప్రచారంలో భాగంగా ఏకేసీ కాలనీలో మాట్లాడుతున్న శ్రీభరత్. చిత్రంలో గణబాబు, తదితరులు ఉన్నారు

సింధియా, మే 8: వైసీపీ రాక్షస పాలనకు ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. 40వ వార్డు ఏకేసీ కాలనీలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్ప డ్డాయన్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని, అందువల్ల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించా లన్నారు. కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో తనను ఎంపీగా, పశ్చిమ ఎమ్మెల్యేగా గణబాబును గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉంటాయ న్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల కోసమే ఆవిర్భవించిన టీడీపీ

మల్కాపురం: బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పి.గణబాబు అన్నారు. అందువల్ల ఎప్పుడు పేద ప్రజల పక్షానే టీడీపీ ఉంటుందన్నారు. మల్కాపురంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తాను ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, మళ్లీ తనను గెలిపిస్తే మరింతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మజ్జి సోమేశ్, కాకి పోలిరెడ్డి, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మల్కాపురం ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న గణబాబు

రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు రావాలి

ఆర్పీపేట (కంచరపాలెం): రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి. గణబాబు అన్నారు. 56వ వార్డు పరిధి గవరకంచరపాలెంలో బుధవారం ఎన్నికల ప్రచారం అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వచ్చిందన్నారు. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకాలు, ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడడం ఆ పార్టీ నాయకుల నైజంగా మారిందన్నారు. ఉద్యోగులకు జీతాలిచ్చేందుకు అప్పులు చేసే స్థాయికి రాష్ట్రాన్ని సీఎం జగన్ దిగజార్చారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, నాయకులు రాజేశ్వరరావు, మళ్ల శంకరరావు, జానకి, కనకేశ్వరరావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో రెండో రోజూ కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

పెందుర్తి, మే 8: పెందుర్తి నియోజవర్గానికి సంబంధించి ఉద్యోగులకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం కూడా కొనసాగింది. రెండు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఓటింగ్‌లో మొత్తం 2,810 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. బుధవారం 592 మంది ఓటింగ్‌లో పాల్గొన్నట్టు పోలింగ్ అధికారి వెంకట్ తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో చేపట్టిన హోమ్ ఓటింగ్‌లో మొత్తం 119 మందికి గాను 116 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన పేర్కొన్నారు. గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగు తుంది.

కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెల్ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రమేశ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు కూటమికే ఓటెత్తారని పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాసులు నాయుడు, రెడ్డి నారాయణరావు, బి.హరగోపాల్, జి.రామునాయుడు, ఎస్.సోమశేఖర్ ఉన్నారు.

'సీఎం జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి'

కూర్మన్నపాలెం, మే 8: స్టీల్‌పాంట్ ప్రైవేటీకరణ తన వల్లే ఆగిందని మంగళవారం గాజువాక సభలో సీఎం జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు అన్నారు. కూర్మన్నపాలెంలోని దీక్షా శిబిరంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వందలాది రోజులుగా కార్మికులు దీక్షలు చేస్తున్నా ఒకరోజు కూడా జగన్ స్పందించ లేదన్నారు. గంగవరం పోర్టు నుంచి ఉక్కుకు రావాల్సిన బొగ్గు విషయంలో, ప్లాంట్ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై జగన్ కనీసం మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. లాభాలో ఉన్న కర్మాగారం నష్టాల్లోకి పోతున్నా సీఎం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం భావ్యం కాదన్నారు. అలాంటి వ్యక్తి ఉక్కు ప్రైవేటీకరణను తానే నిలుపుదల చేస్తున్నానని చెప్పడంతో విశాఖ వాసులు ముక్కున వేలేసుకుంటున్నారన్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జీతాలివ్వలని స్థితికి స్టీల్‌ప్లాంట్‌ను దిగజార్చారన్నారు. ఇందుకు కారణమైన పార్టీలకు ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రేపే అప్పన్న నిజరూప దర్శనం

సింహాచలం, మే 8 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం శుక్రవారం జరగనుంది. చందనోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారి దర్శనాలను గురువారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేస్తారు. తరువాత దివిటీ సలామ్, దీపారాధన, మూర్తి కలశారాధన, రాత్రి ఆరాధనలు జరిపి సుమారు 11 గంటలకు పవళింపు సేవ చేసి కవాట బంధనం చేస్తారు. శుక్రవారం తెల్లవారుజామున 1 గంటకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొపుతారు. 1.30 గంటలకు ప్రత్యేక పూజలుంటాయి. తరువాత ఆలయ అర్చకులు ఏడాది పొడవునా స్వామివారిపై పూత గా ఉన్న శ్రీచందనోత్తరణను నోటికి గుడ్డలు కట్టుకుని వెం డి బొరిగెలతో తొలగించి, ప్రభాత ఆరాధన చేస్తారు. తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ధర్మకర్త, వారి కుటుంబ సభ్యులకు తొలి దర్శనం, 4 వరకు ప్రభుత్వం తరపున, తిరుమల తిరుపతి దేవస్థానం వస్త్ర సమర్పణ, తెల్లవారుజామున 4 నుంచి భక్తులకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయి. ఉదయం 5 నుంచి 7 వరకు, మధ్యాహ్నం 12 గంటల వరకు స్లాట్లుగా రూ.1500 అతిశ్రీఘ్రదర్శనాలు కల్పిస్తారు. రాత్రి 8.30 గంటలకు గంగధార నుంచి శ్రీవైష్ణవ స్వాములతో సహస్ర ఘటాభిషేకం జరిపి మూడుమణుగుల తొలి విడత చందనం సమర్పిస్తారు. అనంతరం పవళింపు సేవ, కవాట బంధనం చేస్తారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ప్రలోభాలు

విశాఖపట్నం, మే 8: ఉత్తర నియోజకవర్గానికి చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఓటర్లను అధికారపార్టీ ప్రలోభపెడుతున్న ఆరోపణలు నెలకొన్నాయి. ఏయూ క్యాంపస్‌లో ఏర్పాటుచేసిన కేంద్రంలో బుధవారం ఉద్యోగులు బారులు తీరారు. ఈసందర్భంగా పోలింగ్ బూత్‌లను సందర్శించడానికి వచ్చిన ఉత్తర నియోజకవర్గ జైభారత్ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణను పలువురు తమను ప్రలోభపెడుతున్నట్టు దృష్టికి తెచ్చారు. తమకు 7670807303 నంబరు నుంచి ఫోన్‌చేసి కేకే రాజుకు ఓటువేయాలని ప్రలోభపెడుతున్నట్టు తెలిపారు. వెంటనే స్పందించిన జేడీ లక్ష్మీనారాయణ ఎలక్షన్ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా రెడ్‌క్రాస్ డే



చిన్నారులకు బహుమతులు అందిస్తున్న అతిథులు

మహారాణిపేట, మే 8: మహారాణిపేటలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వై శివనాంగ్రేరెడ్డి రెడ్ క్రాస్ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తలసీమియా సెంటర్ ద్వారా ఉచిత రక్త మార్పిడి చేసుకున్న చిన్నారులకు సంగీతం, నృత్యం, ఆటలు పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ మెంబర్లు ఎండీ రహ్మతుల్లా, అరుణజ్యోతి. డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ లక్ష్మి, పి. రవి కుమార్, ఎస్‌కేఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత, వీఎస్ఆర్ గ్రూపు అధినేత టీడీపీలో చేరిక



డీఎన్ రెడ్డికి కండువావేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ

మహారాణిపేట, మే 8: వైఎస్ కుటుంబానికి విధేయుడు, సచివాలయ కార్యదర్శుల సంఘ నాయకుడు, విశాఖ పోర్టు కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తున్న వీఎస్ఆర్ గ్రూపు కంపెనీల అధినేత ద్వారకానాథ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి ఎం శ్రీభరత్ , జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ తదితరులు సమక్షంలో ఆయన ఆ పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్‌రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చక తాను పార్టీ మారినట్టు చెప్పారు. వైసీపీ పాలనలో అక్రమాలు, ఇసుక తవ్వకాలతోపాటు ప్రజలకు వేధింపులు ఎక్కువైనట్టు ఆరోపించారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో తనకు ఎంతో నచ్చిందని, చంద్రబాబు పాలన ప్రజలకు ఎంతో సంతోషం కలిగించేలా ఉంటుందని భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగమ్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు.



సిద్ధార్థనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, పశ్చిమ అభ్యర్థి గణబాబు

డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దుతా

▸▸ టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

ఆర్పీపేట (కంచరపాలెం), మే 8: వైసీపీ పాలనలో డ్రగ్స్‌కు నిలయంగా మారిన విశాఖను డ్రగ్స్ రహిత నగరంగా తీరిదిద్దుతానని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. 57వ వార్డు సిద్ధార్థనగర్‌లో బుధవారం ఆయన టీడీపీ పశ్చిమ అభ్యర్థి గణబాబుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ అరాచకాలపై ప్రశ్నించే వారిపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం పరిపాటిగా మారాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. పెంటకోట అజయ్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులుపాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలి

కంచరపాలెం: రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని శ్రీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ 48వ వార్డులో ఉత్తర బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ కార్పొరేటర్ గంకల కవితా అప్పారావు, టీడీపీ నాయకుడు గొర్లె అప్పారావు ఆధ్వర్యంలో వేలాది మందితో ఇందిరానగర్-2 నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనతో రాష్ట్ర ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆర్థిక పరిస్థితి దిగజారి ప్రజలపై అప్పుల భారం పెరిగిందన్నారు. ఈ సారి మళ్లీ వైసీపీకి అధికారం ఇస్తే ప్రజలు జీవనమే కష్టమైపోతోందన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా కొండవాలు ప్రాంతం పసుపుమయంగా మారింది.



కూటమి నేతల ఆధ్వర్యంలో ఇందిరానగర్‌లో భారీ ర్యాలీ

వైసీపీ పాలనలో జనజీవనం అస్తవ్యస్తం

▸▸ ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు ▸▸ వార్డుల్లో విస్తృత ప్రచారం



44వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న విష్ణుకుమార్‌రాజు



మురళీనగర్‌లో ప్రచారంచేస్తున్న విష్ణుకుమార్‌రాజు సతీమణి సీతాసుజాత

అక్కయ్యపాలెం మే 8: వైసీపీ ప్రభుత్వంలో ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని ఉత్తరం వైసీపీ అ భ్యర్థి విష్ణుకుమార్‌రాజు అన్నారు. 44వ వార్డులో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోయిలాడ వెంకటష్ ఆధ్వ ర్యంలో అబిద్‌నగర్, ఎంటీసీ పాలెం ఏరియాల్లో విష్ణుకుమార్ రాజు ప్రచారం చేపట్టారు. టీడీపీ విశా ఖ ఎంపీ అభ్యర్థి ఎం.భరత్‌ను, తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ప్రెసిడెంట్ కాళ్ల గౌరీశంకర్ నాయుడు, జనసేన వార్డు ప్రెసిడెంట్ పరమేష్, బీజేపీ అధ్యక్షులు రఘునాథ్, నాయకులు రామరాజు, మళ్ల లక్ష్మి, రెడ్డి పుష్పలత పాల్గొన్నారు.లలితానగర్‌లో లలితాదేవి ఆలయంను విష్ణుకుమార్ రాజు దర్శించుకున్నారు.ఎస్.నానాజీ, కె. కుమార్, ఎం. కిషోర్, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ గెలుపునకు సహకరించాలని విష్ణుకుమార్ రాజుకుమార్తె శ్యామలాదీపిక కోరారు. ఇంటింటికి వెళ్లి కూటమి పథకాలను వివరించారు.

మురళీనగర్; కూటమి అభ్యర్థుల గెలిపించాలని ఉత్తరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు సతీమణి సీతా సుజాత పేర్కొన్నారు. 50వవార్డులో టీడీపీ అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆమె విస్తృతంగా ప్రచారం చేశారు. ముందుగా వైశాఖీ స్పోర్ట్సు పార్కులోని వనితా వాకర్స్‌క్లబ్ సభ్యులను సీతాసుజాత కలిసి కూటమికి మద్దతివ్వాలని ఆమె కోరారు. ప్రధాని మోదీ స్వయంగా ఏపీలో జరుగుతున్న అవకతవకల పరిపాలన, భూ కబ్జాలు, అవినీతిపై మాట్లాడుతుండటాన్ని ప్రజలంతా విజ్ఞతతో గమనించాలని ఆమె కోరారు. దేశాన్ని సుస్థిరంగా నడుపుతున్న ప్రధాని మోదీ, నాయకత్వంలో అనుభజ్ఞులైన నారా. చంద్రబాబు కూటమి గెలుపుతో రా ష్ట్రం అభివృద్ధిచెందుతున్నారు. ప్రచారంలో బి.ఎస్.ఎన్.వర్మ, హేమ, బీజేపీ నేత వీఆర్‌కే .రాజుపాల్గొన్నారు.



వంశీకి మద్దతు తెలుపుతున్న యువకులు



31వ వార్డులో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ సతీమణి పద్మజ

కూటమికి అధికారంతోనే యువతకు ఉపాధి

▸▸ సౌత్ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

పూర్ణామార్కెట్, మే 8: రాష్ట్రంలో కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గ్రేటర్ 39వ వార్డులో యువకులు ఆయన సమక్షంలో బుధవారం జనసేన పార్టీ తీర్థపుచ్చుకున్నారు. ఈసందర్భంగా వంశీ మాట్లాడూ, వైసీపీ పాలనలో యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్, డిగ్రీ పట్టా పొందిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. కూటమి మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, స్థానిక సంస్థల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా తిక్కాడ చంటి నేతృత్వంలో పైడిరాజు, అమర్నాథ్, అమ్మోరు, రాజు, ముత్యాలు, భార్గవ్, దినేష్, బ్రహ్మజీ, చందు, లోకేష్, ఈశు, రోహిత్, అవినాష్, సంయుక్త, ధనుష్, వెంకటేష్ తదితరులకు వంశీ కండువా లు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తాతారావు, ప్రణీత్, చందుతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అల్లిపురం: వంశీకృష్ణ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం 32వ వార్డు కార్పొరేటర్, జనసేన నాయకులు కందుల నాగరాజుతో కలసి వంశీకృష్ణ వార్డులోని బీమ్‌నగర్, పూతివారిమన్యం, అస్సాంగార్డెన్స్, అమ్మవారివీధి, జై లు రోడ్డుతదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. వంశీకృష్ణ మాట్లాడుతూ వైసీపీకి ఓటు వేస్తే మన భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు.

ముస్లింల మద్దతు

డాబాగార్డెన్స్: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం రామకృష్ణజంక్షన్ స్క్రాప్ యూనియన్ షైనార్టీస్ నాయకులు వంశీకృష్ణకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలోని రెండుసార్లు వాసుపల్లికు అవకాశం ఇచ్చినా తమకు ఏమీ ఉపయోగ పడలేదన్నారు. ఈస్థితిలో వంశీకృష్ణ శ్రీనివాస్‌కు మద్దతిస్తున్నట్టు చెప్పారు. అబ్దుల్ షఫీ మాట్లాడుతూ తాము లీజులకు తీసుకున్న షాపులను వాసుపల్లి గణేష్‌కుమార్ అన్యాయంగా కూల్చివేశారన్నారు. మత్స్యకారుల బోట్లు దగ్ధమైనప్పుడు వాసుపల్లి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. సమావేశంలో ఎండీ హీరా, అబ్దుల్ గఫార్, ముజీబిఖాన్, ఎస్‌కే హబీబ్, ఫహీం భాయ్, అబ్దుల్ రహీం, మౌలానాబాయ్, సయ్యద్ సలీం, అబ్దుల్ సమద్, అన్ను, ఎండీ గౌస్,ఎండీ యాసీన్, గౌస్, వలి, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

31వ వార్డులో వంశీకృష్ణ సతీమణి ప్రచారం

డాబాగార్డెన్స్: 31వ వార్డులో గొల్లలపాలెంలో ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజ ప్రచారం నిర్వహించారు. వంశీకృష్ణకు గాజుగ్లాస్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. జనసేన వార్డు ప్రెసిడెంట్ కొల్లూరు రూప, టీడీపీ వార్డు ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

▸▸ నార్త్ వైసీపీ అభ్యర్థి కేకే రాజు భరోసా

మర్రిపాలెం, మే 8: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ఓటర్లకు విన్నవించారు. బుధవారం 53వ వార్డు పరిధి మర్రిపాలెం శివనగర్ , నరేంద్రనగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేయనుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడుగుజ్జు వెంకటరెడ్డి, వీఎంఆర్డీఏ చైర్మన్ చంద్రమౌళి పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, మే 8: అక్కయ్యపాలెం సెలబ్రేషన్స్ హోటల్లో వైసీపీ నేత మల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళా ఆత్మీయ సమావేశం నిర్వహిచారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కలిపిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.సుశీల పాల్గొన్నారు.

సీతమ్మధార: నక్కవానిపాలెంలో సీ అపార్టుమెంట్‌లో స్థానిక వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకేరాజు పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు, మహిళలను, వృద్ధులకు, విద్యార్థులకు కల్పించిన పథకాలను దృష్టిలో పెట్టుకుని వైసీపీకి ఓటు వేయాలని కోరారు. మురళీకృష్ణ రెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



కేకే రాజుకు వెంకటేశ్వరస్వామి మెమెుంటోను ఇస్తున్న మహిళలు



సీతమ్మధారలో యువకులతో కేకే రాజు

వైసీపీలోకి యువత చేరడం శుభ పరిమాణం..

వైసీపీలో యువత చేరడం శుభ పరిణామమని కేకే రాజు పేర్కొన్నారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ 50వ వార్డుకు చెందిన పూజారి అమరనాథ్, 53వ వార్డునుంచి స్టార్ యూత్ ఆధ్వర్యంలో పలువురు యువకులు కేకే రాజు సమక్షంలో వైసీపీలో చేరారు. ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, నాయకులు జీవి రవిరాజు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. సీతమ్మధారలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిక్కు కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో కేకేరాజు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నగర అధ్యక్షులు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి పాల్గొన్నారు.

మాధవధార; వైసీపీ పాలనలో సంక్షేమం సాధ్యమని కేకే రాజు పేర్కొన్నారు. మురళీనగర్ కేరళ కళాసమితి ఫంక్షన్ హాల్‌లో జరిగిన యాత, శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జగన్ విజయానికి చేయి చేయి కలపాలని అన్నారు. ఈ సమావేశంలో కుల పెద్దలు కేకే రాజును సన్మానించారు.

ఏయూలో ఈవీఎంల భద్రతపై పునఃపరిశీలించండి

▸▸ ఆర్వోకు విశాఖ లోక్‌సభ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ ఫిర్యాదు

విశాఖపట్నం, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎంతో చరిత్ర ఉన్న ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రస్తుతం కీలక పదవుల్లో ఉన్న కొంతమంది అధికారులు అధికార వైసీపీకి అనుకూల వ్యక్తులుగా ముద్రపడ్డారని, ఈ నేపథ్యంలో ఎన్నికల అనంతరం ఈవీఎంలు ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరచడం సరికాదని విశాఖ పార్లమెంటు టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రస్తుత ఉపకులపతికి వైసీపీతో బలమైన సంబంధాలున్నాయనే ప్రచారం ఉందని, ఈ పరిస్థితుల్లో ఏయూలో ఈవీఎంల భద్రతపై పునరాలోచించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీకి అనుకూల వ్యక్తిగా ముద్రపడిన ఉప కులపతి, ఇతర అధికారులు వర్సిటీలో భద్రపరిచిన ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏయూ వీసీ, ఇతర వైసీపీ అను కూల అధికారులను ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఏయూ తో సంబంధాలు లేకుండా తప్పించాలని, ఈ మేరకు ఎన్నికల సంఘానికి నివేదించాలని ఫిర్యాదులో కోరారు.

జగన్‌కు స్టీల్‌ప్లాంట్‌పై మాట్లాడే హక్కులేదు: జనసేన

సీతంపేట, మే 8: విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మాట్లాడే నై తిక హక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేదని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. బుధవారంవిలేకరులతో మాట్లాడుతూ గాజువాక సభలో జగన్ వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు ఓటు వేస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుందని, కూ టమి అ భ్యర్థులకు ఓటు వేస్తే ప్రైవేటీకరణ అనుకూలంగా ఉంటుందని ప్రకటించడం ప్రజలు, స్టీల్‌ప్లాంట్‌పై కపటప్రేమను చూపించడ మేనన్నారు.

పరిశ్రమలపై జగన్నాటకం!!

... 5వ పేజీ తరువాయి

నిమిషంలో అడ్డంకులు సృష్టించారు. వారితో డీల్ ఎక్కడ చెడిందో తెలియదు గానీ ఈ కేసుపై ఇప్పటివరకూ పోలీసులు చార్జిషీట్ ఫైల్ చేయలేదు. కోర్టులో నడుస్తున్న ఈ కేసు ముగిస్తే తప్ప..ఆ సంస్థ ఇక్కడి నుంచి శ్రీసిటీకి తరలి వెళ్లలేదు. ప్రమాదం జరిగిన మొదటిరోజు నుంచి ఇప్పటివరకు ఈ సంస్థకు సంబంధించిన అన్ని నిర్ణయాలు సీఎంవో ఆదేశాల మేరకే జరిగాయి. అక్కడి నుంచి సరైన ఆదేశం అందకే చార్జిషీట్ వేయలేదని, ఇది కావాలనే చేసిందేనని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. పోలీసులు చార్జిషీట్ వేస్తే...కేసు ముగిసిపోయి ఆ సంస్థ ఇక్కడి నుంచి శాశ్వతంగా వెళ్లిపోతుంది. విశాఖ ప్రజలకు బాధ తప్పుతుంది. కానీ జగన్ నిర్ణయం కారణంగా దానికి అడ్డంకులు ఏర్పడ్డాయి.

జింక్ భూముల అభివృద్ధికి విఘాతం

విశాఖపట్నంలో హిందూస్థాన్ జింక్ సంస్థ కొన్ని దశాబ్దాల క్రితం మూతపడింది. అందులో వాటాలన్నీ చేతులు మారాయి. వేదాంత కంపెనీ అందులో అధిక వాటా దక్కించుకుంది. మింది, చుక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో సుమారుగా 350 ఎకరాల భూములను అభివృద్ధి చేయడానికి తెలుగుదేశం హయాంలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ఎంవోయూ చేసుకుంది. ఆ తరువాత రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చేసి అమ్మకానికి పెట్టింది. అందులో కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టింది. ఆ భూముల విలువ రూ.3,500 కోట్లు. ఆ సంస్థ ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చి ఉంటే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించేవి. కానీ జగన్ ప్రభుత్వంతో సరైన డీల్ కుదరకపోవడంతో వారికి అనుమతులు రాలేదు. దాంతో ఆయా ప్రాంతాల యువతకు ఉపాధి లేకుండా పోయింది.

నగరానికి నీటి గండం

... 5వ పేజీ తరువాయి

నుంచి తీసుకువస్తున్నారు. ఇదిలావుండగా గత ఏడాది వర్షాభావం కారణంగా రిజర్వాయర్లలో ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. దీనికితోడు ఈ ఏడాది వేసవి సీజన్ ముందుగానే ప్రారంభమవ్వడం, ఎండలు తీవ్రంగా ఉండడంతో రిజర్వాయర్లలో నీటి మట్టాలు కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. నగరానికి ప్రధాన నీటి వనరుగా గుర్తింపుపొందిన ఏలేరు రిజర్వాయర్‌లో నీటిమట్టం డెడ్ స్టోరేజీకి పడిపోవడంతో గ్రావెటీ ద్వారా నీరు కాలువలోకి ప్రవహించడం లేదు. దీంతో జీవీఎంసీ అధికారులు పది మోటార్లను ఏర్పాటుచేసి రిజర్వాయర్‌లోని నీటిని కాలువలోకి పంపింగ్ చేయిస్తున్నారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం కనిష్ఠ స్థాయి 71.5 మీటర్లు కాగా, ప్రస్తుతం 69.09 మీటర్లకు తగ్గిపోయింది. పరిస్థితి మరో నెలరోజులుపాటు ఇలాగే కొనసాగితే నీటి మట్టం మరింతగా తగ్గిపోవడం ఖాయమని జీవీఎంసీ అధికారులు ఆందోళన చెందుతున్నారు. 66 మీటర్లకు నీటిమట్టం చేరితే రెండు స్థాయిల్లో నీటిని పంపింగ్ చేయాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

నగరంలో మొదలైన తాగునీటి కష్టాలు

ఏలేరు రిజర్వాయర్ నుంచి గతంలో కాలువ ద్వారా 300 క్యూసెక్కులు నీరు నగరానికి చేరితే ఇప్పుడు పంపింగ్ కారణంగా 150 క్యూసెక్కులకు తగ్గిపోయింది. దీంతో గోదావరి నది నుంచి కాటేరు వద్ద మరో 100 క్యూసెక్కులు వరకూ నీటిని పంపింగ్ చేసి ఏలేరు కాలువ ద్వారానే నగరానికి తరలిస్తున్నారు. ఏలేరు కాలువ ద్వారా నగరానికి చేరుతున్న నీరు 50 క్యూసెక్కులు వరకూ తగ్గిపోతున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం నగరంలో నీటి సరఫరాపై పడుతోంది. పరిశ్రమలకు కేటాయింపులు తగ్గించి ప్రజల తాగునీటి అవసరాలకు కేటాయింపు పెంచినప్పటికీ గతంలో మాదిరిగా సరఫరా చేయడానికి కొరత ఏర్పడుతోంది. దీంతో జీవీఎంసీ అధికారులు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతానికి సరఫరాను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పీఎం పాలెంలో ఏదో ఒక ప్రాంతానికి నిత్యం నీటి సరఫరా నిలిచిపోతోంది. గత రెండు రోజులుగా శివాజీపాలెం, మద్దిలపాలెం ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. అయితే జీవీఎంసీ అధికారులు మాత్రం నీటి కొరత ఉందని కాకుండా...పైప్‌లైన్ పగిలిపోవడం, లీకేజీలు, డ్రైనేజీ నీరు పైప్‌లైన్‌లోకి కలిసిపోతుండడం వంటి సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్లే సరఫరాకు అంతరాయం కలుగుతోందని చెబుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వేసవి ఇంకా రెండు నెలలుపాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు ఒక వైపు హెచ్చరిస్తుండడం భవిష్యత్తులో నీటి కష్టాలు తప్పవనే ఆందోళన నగరవాసుల్లో వ్యక్తమవుతోంది. ఏలేరుతోపాటు తాటిపూడి రిజర్వాయర్ కూడా డెడ్ స్టోరేజీకి చేరుకుంటే నగరంలో కొళాయిల ద్వారా రోజువిడిచి రోజు నీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని జీవీఎంసీ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

చందనోత్సవం టికెట్లు పక్కదారి

... 5వ పేజీ తరువాయి

ఎస్‌బీఐ, యూబీఐ బ్యాంకుల్లో వేయి రూపాయల టికెట్ల విక్రయానికి ఏర్పాట్లు చేశారు. బుధవారం 700 టికెట్లు అమ్మాలని ఆదేశించారు. బ్యాంకు సిబ్బంది విక్రయించేలోపు ఏఈఓ కల్పించుకొని వాటిని పక్కదోవ పట్టించారు. టికెట్లు అయిపోయాయని ప్రకటించారు. గత ఏడాది ఒక ఏఈఓ ఇలా పక్కదోవ పట్టించిన టికెట్లను బ్లాకులో అమ్ముకున్నారు. విచారణ చేసినా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. దాంతో దేవస్థానం సిబ్బంది తప్పు చేసినా ఎవరూ ఏమీ చేయరనే ధీమాతో వందలాది టికెట్లను పక్కదోవ పట్టిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో అమ్ముతున్నాం: శ్రీనివాసమూర్తి, ఈఓ

నిజరూప దర్శనం టికెట్లు రూ.1,500 విలువైనవి 5 వేలు ముద్రించాం. వేయి టికెట్లు ఆన్‌లైన్‌లో విక్రయించాం. 2,400 టికెట్లు ఈఓ ద్వారా దాతలు, దేవదాయ శాఖకు కేటాయించారు. మరో వేయి టికెట్లు దేవస్థానానికి సేవలు అందిస్తున్న వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు కేటాయించాం. గురువారం కూడా మరో 300 టికెట్లు ఆన్‌లైన్‌లో విక్రయించనున్నాం.

విచారణ చేస్తాం: మల్లికార్జున, కలెక్టర్

సింహాచలం బ్యాంకుల్లో బుధవారం టికెట్లు విక్రయించకుండా పక్కదోవ పట్టించిన ఏఈఓపై విచారణ చేస్తామని కలెక్టర్ మల్లికార్జున తెలిపారు.

భారీగా ఉద్యోగుల ఓటింగ్

... 5వ పేజీ తరువాయి

ఓటింగ్ ముగిసింది. అయితే అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి గురువారం ఆయా ఆర్వో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించనున్నారు.

1,428 మంది హోమ్ ఓటింగ్

వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించే ప్రక్రియ బుధవారం కొనసాగింది. బుధవారం సుమారు 450 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. గత రెండు రోజుల్లో కలిపి 1,428 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. గురువారం కూడా హోమ్ ఓటింగ్ కొనసాగుతుంది.

విశాఖ ఉక్కును కాపాడండి..!

... 5వ పేజీ తరువాయి

కలిశారు. పోర్టు నుంచి బొగ్గు తరలించడానికి సహకరించాలని, లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న ప్లాంటును కాపాడాలని చేతులెత్తి వేడుకున్నారు. అభ్యర్థించారు. దీనికి పోర్టు కార్మికులు నిరాకరించారు. తాము పోర్టు కోసం ఇళ్లను, గ్రామాలను త్యాగం చేశామని, న్యాయం జరగలేదని, కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు బొగ్గును తరలించడానికి అంగీకరించబోమని తెగేసి చెప్పారు. దాంతో అధికారులు నిరాశతో వెనుదిరిగారు. ఈ విషయం తెలిసి సీఎండీ అతులభట్ జిల్లా అధికారులైన కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు లేఖ రాశారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, బొగ్గు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

717 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

భీమునిపట్నం, మే 8 : పట్టణంలోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో బుధవారం 321 మంది ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. తొలిరోజు 396 మంది ఓటు వేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో మొత్తం 1174 మంది ఓటర్లకు గాను 717 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. గురువారం కూడా ఈ కేంద్రం కొనసాగుతుందని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. భాస్కర్‌రెడ్డి తెలిపారు. అలాగే హోమ్ ఓటింగ్‌లో రెండు రోజుల్లో 406 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని చెప్పారు. హోమ్ ఓటింగ్ మొత్తం 509 మంది కాగా ఇప్పటివరకూ 406 మంది వినియోగించుకున్నారన్నారు. ఈ కేంద్రం నోడల్ అధికారిగా ఆనందపురం తహసీల్దార్ హేమంత్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

కూటమికి తెలుగు ఫిలిమ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మద్దతు

ఎండాడ, మే 8 : కూటమికి తెలుగు ఫిలిమ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తరఫున మద్దతు తెలుపుతున్నట్టు ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లభనేని అనిల్‌కుమార్, పీఎస్ఎన్ దొర తెలిపారు. బుధవారం వారు ఎంవీపీ కాలనీలో కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్ర పరిశ్రమ సమస్యలతో పాటు సినీ కార్మికుల సమస్యలను శ్రీభరత్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

'కూటమి విజయం సాధించాలి'

పెదవాల్తేరు, మే 8 : ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఆ పార్టీ నాయకురాలు, సినీనటి నమిత కోరారు. బుధవారం ఆమె నగరంలోని బీజేపీ కార్యాలయంలో రవీంద్ర ఆధ్వర్యంలో పతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌డీఏ తరఫున పోటీ చేసే వారంతా ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా పని చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పుట్ట గంగయ్య, శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి ఎన్. విజయానంద రెడ్డి, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, పోలిమేర శ్రీనివాసరావు, రాజావర్మ, ధనేశ్వరరావు పాల్గొన్నారు.

విమర్శలు తగవు : కాకర

ఆనందపురం, మే 8 : భీమిలి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు తనపై విమర్శలు చేయడం తగదని సీనియర్ రాజకీయ నాయకుడు కాకర వెంకటరమణ అన్నారు. బుధవారం ఆయన వెల్లంకిలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీకి ఎంతో అభిమానమని, ప్రతి రక్తపు బొట్టు పార్టీకే అంకితమన్నారు. కోరాడ రాజబాబు పాత మనస్పర్థలతో తనపై కక్ష సాధింపు చర్యలు ప్రేరేపిస్తున్నారని చెప్పారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని వినతి

పద్మనాభం (రూరల్), మే 8 : రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని భీమిలి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గొర్రిపాటి పెద ఎర్రినాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజల భూములను కాజేసేందుకే వైసీపీ ప్రభుత్వం భూ సంరక్షణ చట్టం తీసుకువచ్చిందని, దీనివల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. తక్షణమే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు వెంకటరావు, తాతాజీ, అప్పారావు ఉన్నారు.

రూ. 80 వేలు స్వాధీనం ?

కొమ్మాది, మే 8 : కొమ్మాది గ్రామంలో ఎన్నికల సిబ్బంది బుధవారం రాత్రి సుమారు రూ. 80 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. గ్రామంలో వైసీపీ నాయకులు డబ్బులు పంచుతున్న విషయమై సమాచారం రావడంతో ఎన్నికల ఫ్లయింగ్ సిబ్బంది అక్కడికి వెళ్లినట్టు సమాచారం. ఈ సంగతి తెలుసుకున్న వైసీపీ నాయకులు డబ్బులు అక్కడ విడిచిపెట్టి పారిపోయారు. దీంతో అధికారులు నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఏయూ విద్యార్థులకు ఉద్యోగాలు

వెంకోజీపాలెం, మే 8 : ఏయూ విద్యార్థులు 24 మందికి అమెరికాకు చెందిన యూనైట్ సంస్థలో ఉద్యోగాలు లభించాయి. వారికి వీసీ ప్రసాదరెడ్డి సమక్షంలో ఆ సంస్థ వ్యవస్థాపకుడు అబ్బవరం నియామక పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్, విభాగాధిపతి ఆచార్య వీర్రాజు, ప్లేస్‌మెంట్ అధికారి రెడ్డి పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 22, వంకాయలు (తెలుపు) 14, వంకాయలు (నలుపు) 14, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 22, క్యారేట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 140, బరబటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 46, కీరదోస 30, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	133
ఫారం ధర	--	153
విత్ స్కిన్	--	276
స్కిన్‌లెస్	--	286



మేనిఫెస్టో విడుదల చేస్తున్న గంటా శ్రీనివాసరావు, కొయ్య ప్రసాదరెడ్డి, తదితరులు

భీమిలిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- పేద, మధ్య తరగతి ప్రజల కలలు సాకారం చేసేలా భారీ హౌసింగ్ ప్రాజెక్టు
- పంచగ్రామాల భూసమస్యకు శాశ్వత పరిష్కారం
- మధురవాడ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్
- కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- లోకల్ ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

విశాఖపట్నం, మే 8 : భీమిలిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ మేనిఫెస్టో రూపొందించామని కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన ఎంపీ కాలనీలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని లోకల్ మేనిఫెస్టో రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌లో మాదాపూర్, గచ్చిబౌలిలా భీమిలి కూడా శరవేగంగా అభివృద్ధి చెందడానికి పుష్కలమైన అవకాశాలున్నాయన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే భీమిలి అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందన్నారు. పేద మధ్య తరగతి ప్రజల కలలు సాకారమయ్యే విధంగా భీమిలి - భోగాపురం మధ్య ఎంవీపీ కాలనీ లాంటి భారీ హౌసింగ్ ప్రాజెక్టు చేపడతామన్నారు. 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు.టీడీపీ హయాంలో ఇచ్చిన 578 జీవో వల్ల వేల మంది లబ్ది పొందారని, దాని కంటే మంచి జీవో తీసుకొస్తామని తెలిపారు. పర్యాటకంగానూ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

2014-19 నాటి పరిస్థితులు రావాలి

ఎన్నికల ప్రచారంలో ప్రజలు ప్రత్యేకంగా ఏమీ కోరడం లేదని, 2014-19 నాటి పరిస్థితులు మళ్లీ వస్తే చాలని అడుగుతున్నారన్నారు. ప్రజల మనోభావాలను విశ్లేషిస్తే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. జీతాల పెంపు గురించి మరిచిపోయిన ఉద్యోగులు, పెన్షనర్లు ఒకటో తేదీన జీతాలు,పెన్షన్లు పడితే చాలు అనుకుంటున్నారన్నారు. 160కి పైగా సీట్లతో జూన్ 9న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం ఖాయమన్నారు. రాజకీయ సమీకరణాలను బట్టి పార్టీలు కలవడం, విడిపోవడం ఉంటాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గాడిలో పడాలంటే కేంద్రం మద్దతు అవసరమన్నారు. అప్పులు చేసి బటన్ నొక్కడం సంక్షేమం కాదని, సంపద సృష్టించి పథకాలు అమలు చేయాలన్నది తమ సిద్ధాంతమన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్‌ది ఎన్నికల డ్రామా అని విమర్శించారు. ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇంకో ఐదేళ్లు జగన్ అరాచకాలను తట్టుకునే స్థితిలో రాష్ట్రం లేదన్నారు. అనంతరం గంటా మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ ఇన్‌చార్జి రామానాయుడు, చిక్కాల విజయ్ పాల్గొన్నారు. కాగా టీడీపీ జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు నర్రా వెంకటరమణ, లీగల్ సెల్ బృందం సభ్యులు గంటాతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, టీడీపీ లీగల్ సెల్ సభ్యులు, సీనియరు అడ్వకేట్ బమ్మిడి సూర్యనారాయణ, న్యాయవాదులు నమ్మి సూరిబాబు, గువ్వల రామారావు, వియ్యపు ఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.



గంటాతో టీడీపీ లీగల్ సెల్ సభ్యులు



అభిమానులతో సెల్ఫీ తీసుకుంటున్న గంటా

ఐదేళ్లలో అన్ని వర్గాలకు ఇబ్బందులు

భీమునిపట్నం (రూరల్) : వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మజ్జివలస, లక్ష్మీపురం, సింగనబంద గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, గ్రామాల్లో కనీస సదుపాయాలు కరువయ్యాయని తెలిపారు. 2014లో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో రూ. 3,500 కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, మళ్లీ గెలిపిస్తే అంతకు రెట్టింపు అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. కాగా లక్ష్మీపురంలో పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు ఆధ్వర్యంలో కార్యకర్తలు గంటాకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలోకోరాడ రాజబాబు, అప్పలనర్సింహరాజు, గాడు తాతినాయుడు, బీజేపీ నాయకుడు కంటుభుక్త రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలెంలో గంటా రవితేజ రోడ్ షో

నగరపాలెంలో గంటా రవితేజ రోడ్ షో నిర్వహించారు. తాటితూరు కూడలి నుంచి నగరపాలెం, చిట్టివలస, కాగితాల పేట గ్రామాల మీదుగా రోడ్ షో సాగింది. అనంతరం నగరపాలెంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి. రామలక్ష్మణ, రామారావు, డి. సురేష్, పి. చిట్టిబాబు టి. రాము పాల్గొన్నారు.

కొమ్మాది : మధురవాడ సమీపంలోని బక్కన్నపాలెంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సోదరులు కృష్ణసాయి, తేజ ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



పెదజాలారిపేటలో పాదయాత్రలో భాగంగా స్థానికులతో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

విద్య, వైద్య రంగాల్లో పెను మార్పులు

తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ

పెదవాల్తేరు, మే 8 : వైసీపీ ఐదేళ్ల పాలనలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు జరిగాయని వైసీపీ తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన 19వ వార్డు పెదజాలారిపేటలో వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకట లక్ష్మీదాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పివి నారాయణ, గణేష్, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే ఎంవీవీ సతీమణి నాగజ్యోతి, శరత్ 20, 21వ వార్డుల్లోని ఈస్టుపాయింట్ కాలనీ, బీచ్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి జగన్ అమలు చేసిన నవరత్నాలు పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో 20వ వార్డు కార్పొరేటర్ ముచ్చల లక్ష్మీ సురేష్ 20వ వార్డు వైసీపీ అధ్యక్షుడు రవి కిరణ్‌రెడ్డి, 21వ వార్డు అధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులతో నాగజ్యోతి

నేడు జోన్ త్రీలో తాగునీటి సరఫరా నిలిపివేత

వెంకోజీపాలెం, మే 8 : జీవీఎంసీ జోన్ 3 పరిధిలో తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ మరమ్మతుకు గురవ్వడంతో గురువారం పలు వార్డులకు నీటి సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు కమిషనర్ సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జోన్-3 పరిధిలోని శ్రీనగర్ వెజిటేబుల్ మార్కెట్ వద్ద టీఎస్సార్ నుంచి బ్లాక్ 6, 7 రిజర్వాయర్‌కు మంచి నీరు సరఫరా చేసే 600 ఎంఎల్ డయా జీఆర్‌పీ పంపింగ్ ప్రధాన పైప్‌లైను పాడైందని చెప్పారు. ఈమేరకు 16వ వార్డు కేఆర్ఎం కాలనీ, శివాలయం, 22వ వార్డు న్యూరేసపువానిపాలెం, పిఠాపురం కాలనీ, పిఠాపురం ఉడా క్వార్టర్స్, పీతలవానిపాలెం, శివాజీపాలెం, 23వ వార్డు మద్దిలపాలెం, ఆటోమొబైల్ రోడ్డు, కృష్ణా కళాశాల రోడ్డు, మద్దిలపాలెం ఆర్టీసీ డిపో రోడ్డు, గాయత్రి స్కూల్ రోడ్డు, పెద్ద నుయ్యి ఏరియా, 24వ వార్డు చైతన్యనగర్ ప్రాంతాలకు కుళాయిల నీటి సరఫరా జరగదన్నారు.

భక్తులతో సింహగిరి కిటకిట

సింహాచలం, మే 8 : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు బుధవారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఏటా చందనోత్సవానికి ముందు వచ్చే చైత్రమాస అమావాస్యను గ్రామీణులు గంధం అమావాస్యగా వ్యవహరిస్తారు. ఈమేరకు మంగళవారం ఉదయం నుంచి బుధవారం సాయంత్రం వరకు ఒకేరీతిన మత్స్యకార గ్రామాల నుంచి జాలరి సామాజిక వర్గానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున సింహాచలం చేరుకుని, స్వామివారిని దర్శించుకున్నారు.

12 నుంచి జట్లమ్మ ఆలయ వార్షికోత్సవం

పద్మనాభం, మే 8 : పాండ్రంగి గ్రామంలో జట్లమ్మ ఆలయం మూడో వార్షికోత్సవం ఈనెల 12 నుంచి 14 వరకు జరగనుంది. 12న గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, పరిషత్, నవగ్రహ, వాస్తు, యోగినీ, క్షేత్ర పాలక, సర్వభద్ర మండపాల ఆవాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హోమం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు.



మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న శ్రీభరత్

మత్స్యకారులకు అండగా ఉంటాం

కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

ఎంవీపీ కాలనీ, మే 8 : అధికారంలో లేకపోయినా తెలుగుదేశం పార్టీ మత్స్యకారులతోనే ఉందని కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. ఎంవీపీ కాలనీలోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో బుధవారం ఆయన మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖలో మత్స్యకారులకు ఎలాంటి కష్టం వచ్చినా టీడీపీ అండగా నిలుస్తూనే ఉందని గుర్తు చేశారు. ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాదం జరిగినప్పుడు, బోట్లు కాలిపోయినప్పుడు తక్షణమే స్పందించి, బాధితులకు ఆర్థిక సాయం అందించామన్నారు. హుద్‌హుద్ సమయంలో తెలుగుదేశం అండగా నిలిచిన విషయం తెలిసిందేనన్నారు. మత్స్యకారులు సముద్రంలో చిక్కుకున్నా స్పందించని వైసీపీ ప్రభుత్వం ఎన్నికల వేళ కపట నాటకానికి తెరతీసిందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ మేలు జరుగుతుందన్నారు. ఎంపీగా ఒక్క ప్రాజెక్టు కూడా తేలేని వ్యక్తి ఇప్పుడు ఎమ్మెల్యేగా నిలబడి గెలిపించమని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. విశాఖలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రానున్నది చంద్రబాబు పాలన : వెలగపూడి

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ, మే 8 : రాష్ట్రంలో చంద్రబాబు పాలన రాబోతోందని తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. బుధవారం ఆయన 18 వార్డు ఎంవీపీ కాలనీలోని ఆరోసెక్టరు అంజయ్యనగర్ పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్పొరేటరు గొలగాని మంగవేణి పోలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు చోడె పట్టాభిరామ్, అక్కరమాని వెంకటరావు పాల్గొన్నారు. అలాగే 12, 13వ వార్డుల్లోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ,నెహ్రూనగర్, ఆరిలోవ కాలనీ ప్రాంతాల్లో ఉపకార చారిటబుల్ ట్రస్టు అధినేత కంచెర్ల అచ్యుతరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్యాసిరావు, దాడి సత్యనారాయణ, అప్పలరాజు, సత్యం, బాలరాజు, ధర్మారావు, సురేష్, రామారావు, పాల్గొన్నారు.

పెదవాల్తేరు : నియోజకవర్గంలో ఏ వార్డుకు వెళ్లినా మహిళలు కూటమికి బ్రహ్మరథం పడుతున్నారని వెలగపూడి సతీమణి సుజన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె పెదవాల్తేరులోని పలు ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు పాలనతోనే రాష్ట్రాన్ని మంచి భవిష్యత్తు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి కుటుంబ సభ్యులు పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక, సుమ, పీతల అఖిల్, పాల్గొన్నారు.



18వ వార్డు ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి



12వ వార్డులో వెలగపూడికి హారతి పడుతున్న మహిళలు

మళ్లీ గెలిచేది నేనే : ముత్తంశెట్టి

భీమునిపట్నం, మే 8 : భీమిలి నియోజకవర్గం నుంచి మళ్లీ తానే ఎమ్మెల్యేగా ఎన్నికవుతానని వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన చేపలుప్పాడ, కొత్తూరు, చొక్కవానిపాలెంలో ప్రచారం చేశారు. దారి పొడవునా ప్రజలు ఆయనకు పూలవర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టారు. మరికొంతమంది జై అవంతి, జైజై అవంతి అంటూ ఆయన చుట్టూ ఆనందంతో డ్యాన్సులు చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు ఆధ్వర్యంలో జనాలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ విలీన పంచాయతీలతో కూడిన 4వ వార్డు ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో అత్యధిక ప్రాధాన్యమిచ్చామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా పార్టీలు, వర్గాలకతీతంగా అర్హులందరికీ మంజూరు చేశామన్నారు. ముఖ్యంగా ఐదు పంచాయతీల్లో ప్రజలకు వైద్యం అందుబాటులో లేదని కార్పొరేటర్ కొండబాబు తెలిపిన వెంటనే చేపలుప్పాడలో యూపీహెచ్‌సీ ఏర్పాటు చేశామన్నారు. గతసారి ఈ గ్రామాల్లో తనకు అత్యధిక మెజారిటీ వచ్చిందని, ఈసారి ఎన్నికల్లో అంతకంటే ఎక్కువ ఆధిక్యత వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం కార్పొరేటర్ కొండలరావు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల రమణారెడ్డి, బూర రామకృష్ణ యాదవ్, దూడ అచ్యుతరావు, మేరుగు చిన్నారావు, మేరుగు ఎల్లయ్య, పాల్గొన్నారు.



4వ వార్డులో ప్రచారం చేస్తున్న ముత్తంశెట్టి



మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి

కొమ్మాది : వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆయన 5వ వార్డులోని అయ్యప్పనగర్, వికలాంగుల కాలనీ, ముత్యాలమ్మ కాలనీ, మెయిన్ రోడ్డు, శ్రీలక్ష్మీనగర్, గణేష్ సప్లయర్స్, శివశక్తి నగర్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జగన్ పాలన సాగిందన్నారు. అర్హతను ప్రామాణికంగా తీసుకుని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చారని తెలిపారు. టీడీపీ నాయకులు అమలు కాని హామీలు గుప్పిస్తున్నారని, వాటిని నమ్మవద్దన్నారు. నిత్యం మీ కళ్ల ముందు కనిపించి, మీ మధ్యలో తిరిగి, సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేవారు కావాలో లేక ఎన్నికల సమయంలో కనిపించి, తిరిగి నియోజకవర్గం వైపు కన్నెత్తి కూడా చూడని గంటా శ్రీనివాసరావు కావాలో తేల్చుకోవాలన్నారు. తన రాజకీయ ప్రయాణం తెరిచిన పుస్తకమని, అందులో ప్రతిఅక్షరం ప్రజా సేవకే అంకితమని పేర్కొనడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి మీరంతా సిద్ధమా అని ప్రశ్నించగా మేమంతా సిద్ధం.. జగన్ రావాలి బాబు పోవాలి అన్న నినాదంతో హోరెత్తించారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో పథకాలు ఎలా ఎగ్గొట్టాలా అనిఅలోచన చేస్తే జగన్ పాలనలో మాత్రం అర్హులైన ఏ ఒక్కరూ పథకం అందకుండా ఉండకూడదని గడప గడపను తట్టి అందేలా చేశారని గుర్తు చేశారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఎంపీగా ఝాన్సీని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి పోతిన హనుమంతరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



5వ వార్డులో జరిగిన ప్రచారంలో మాట్లాడుతున్న అవంతి శ్రీనివాసరావు

ఉద్యోగులు, కార్మికుల సంక్షేమమే ధ్యేయం

- వీవీ వామనరావు
- వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా

సిరిపురం, మే 8 : ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదని వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీవీ వామనరావు విమర్శించారు. బుధవారం ఆయన హోటల్ మేఘలయాలో విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ఈమేరకు తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ప్రతినెల 1న ఉద్యోగులకు జీతం, పింఛన్‌దారులకు పింఛన్ రావడం లేదన్నారు. ఐఆర్ 27 శాతం ఇస్తే ఫిట్‌మెంట్ 23 శాతం ఇచ్చారన్నారు. ఈవిధానాన్ని దేశంలోనే తొలిసారిగా జగన్ అమలు చేశారని విమర్శించారు. 2021 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబరు వరకు 21 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, 2018 జూలై నుంచి ఇప్పటి వరకు రావల్సిన డీఏ బకాయిలు ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి, పింఛన్‌దారుల్లో అసంతృప్తి నెలకొందన్నారు. అలాగే ఉద్యోగుల ఆస్పత్రి బిల్లులు చెల్లించడం లేదని, ఈహెచ్ఎస్ కార్డులు ఉన్నా.. ఫలితం ఉండడం లేదన్నారు. కనీసం మృతి చెందిన వారికి దహన ఖర్చులు కూడా ఇవ్వడం లేదన్నారు.


పశువులబంద వద్ద ఆనవాళ్లులేని రహదారి

అడుగడుగునా భారీ గోతులు... ఆదివాసీల కష్టాలు

ఐదేళ్లుగా కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో రెండు మండలాలను కలిపే చింతపల్లి మండలం పశువులబంద-చౌడుపల్లి ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. ఆర్టీసీ బస్సు కూడా రద్దు చేశారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాలకు చెందిన సుమారు 50 గ్రామాల గిరిజన ప్రజలు పశువులబంద-చౌడుపల్లి రహదారిలో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే పశువులబంద నుంచి చౌడుపల్లి వరకు మూడు కిలోమీటర్ల రహదారి పూర్తిగా పాడైపోయింది. రహదారి ఆనవాళ్లు కనిపించడంలేదు. దీంతో ప్రస్తుతం పది కిలోమీటర్లు దూరం పెరిగినప్పటికీ దుశ్చరిపాలెం-వంచుల మార్గంపై రాకపోకలు సాగిస్తున్నారు. పశువులబంద-చౌడుపల్లి ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు పలుమార్లు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ కనీసం పట్టించుకోలేదు.

అడుగుకో గొయ్యి

గాజువాక ఆటోనగర్ 'డి' బ్లాకులో రహదారులు అడుగుకో గొయ్యితో దర్శనమిస్తుంటాయి. దీంతో ఈ రహదారిపై రాకపోకలు సాగించే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు, వీఎస్ఈజెడ్‌కు కార్మికులు, గ్రీన్‌సిటీ, దువ్వాడ, ఫకీరుతఖ్యా, యాదవజగ్గరాజుపేట, సత్తివానిపాలెం, నరవ, గవర జగ్గయ్యపాలెం, షీలానగర్ ప్రాంతాల వాసులు చాలా ఇబ్బందిపడుతున్నారు.


గుంతలు పడిన ఆటోనగర్ డి బ్లాకు రహదారులు

ప్రాణాలు కూడా పోతున్నాయ్

పెందుర్తి మండలం వేపగుంట-పినగాడి రహదారి గజానికో గొయ్యితో అధ్వానంగా ఉంది. నగరం నుంచి వేపగుంట మీదుగా చోడవరం వెళ్లేందుకు ఇది దగ్గరి మార్గం. ఈ రహదారి పునరుద్ధరణ కోసం గత ఏడాది స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ రహదారి పక్కన మెటీరియల్ డంప్ చేసి పనులు మొదలుపెట్టి మధ్యలోనే వదిలేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఈ రోడ్డుపై ఇటీవల గుంతలో ద్విచక్ర వాహనాలు స్కిడ్ కావడంతో నవ వధువు, మరో మహిళ మృతి చెందారు. కాగా గాయపడిన వారు పదుల సంఖ్యలో ఉన్నారు. గత నెలలో సీఎం జగన్మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఉందని వేపగుంట నుంచి పినగాడి వరకూ కొన్ని పెద్ద గుంతలకు ప్యాచిం


గుంతలతో వేపగుంట పినగాడి రహదారి

దారితప్పిన పాలన

గజానికొక గొయ్యి

- దారుణంగా రహదారులు
- ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం

ఉమ్మడి విశాఖ జిల్లాలో వేపగుంట నుంచి సీలేరు వరకూ ఏ ప్రాంతానికి వాహనంలో వెళ్లినా చుక్కలు కనిపిస్తాయి. నడుములు విరిగిపోతాయి. జాతకం బాగా లేకపోతే ప్రమాదం కూడా జరుగుతుంది. ఐదేళ్ల నుంచి ప్రధాన రహదారులకు మరమ్మతులు చేయకపోవడమే ప్రధాన కారణం. ఈ ఐదేళ్లలో వందల కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమానికి ఇచ్చామని వైసీపీ ఎమ్మెల్యేలు గొప్పలు చెబుతుంటారు. కానీ శంకుస్థాపనలు చేసిన రహదారులను కూడా పూర్తి చేయలేక చేతులెత్తేశారు. అట్టహాసంగా ప్రారంభించిన రహదారులన్నీ మధ్యలోనే ఆగిపోయాయి. ఇక విశాఖ నగరానికి వస్తే ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నాయకులు నిత్యం తిరిగే రుషికొండ రహదారులు మాత్రం విశాలంగా నిర్మించుకొని, వాటికి లింకు రోడ్లను పట్టించుకోకుండా వదిలేశారు. గ్రామీణ ప్రాంతంలో ఈ పరిస్థితి మరింత దయనీయంగా మారడంతో పలు పల్లెలకు కనీసం 108 వాహనం కూడా చేరుకోలేని దుస్థితి. కనీస మరమ్మతులకు నోచుకోని రోడ్లు చెరువులను తలపించేలా ఛిద్రమైనా రూపాయి కూడా విదల్చలేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని దారుణ దారులపై 'ఆంధ్రజ్యోతి' పరిశీలన...

- ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్

ఆంధ్రజ్యోతి పరిశీలన

బీచ్ కనెక్టివిటీ రోడ్డుని పట్టించుకోరా...


ఎండాడ నుంచి బీచ్ రోడ్డుకు వయా సన్ కళాశాల మీదుగా వెళ్లే రహదారి దుస్థితి

జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో బీచ్ రోడ్డు నుంచి సన్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల, రాజీవ్‌నగర్, గొల్లల ఎండాడ, ముబారక్ కాలనీ మీదుగా ఎండాడ-రుషికొండ డబుల్ రోడ్డుకు కనెక్టివిటీగా ఉన్న రహదారి గోతులతో సుమారు కిలోమీటరుపైగా అధ్వానంగా ఉంది. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ బీచ్ కనెక్టివిటీ రోడ్డుకు మరమ్మతులు తప్ప పునర్నిర్మించడంలో పాలకులు విఫలమయ్యారు. ప్రధానంగా అదే మార్గంలో హయగ్రీవ ప్రాజెక్టు నిర్మాణం కోసం భారీ వాహనాలు రాకపోకలు సాధిస్తుండడంతో రహదారి పూర్తిగా ధ్వంసమయ్యింది.

అధ్వానంగా అనకాపల్లి-చోడవరం రోడ్డు


దర్జీనగర్ వద్ద పూర్తిగా తారు లేయర్ లేచిపోయి కిలోమీటరు మేర కంకరతో దర్శనమిస్తున్న అనకాపల్లి - చోడవరం రోడ్డు

జిల్లాలో అత్యంత ముఖ్యమైన అనకాపల్లి-చోడవరం రోడ్డు అత్యంత దారుణంగా ఉంది. ఎక్కడికక్కడ భారీ గోతులు ఏర్పడ్డాయి. చోడవరం, కోటపాడు, దేవరాపల్లి, బుచ్చెయ్యపేట, మాడుగుల, రావిక మతం, చీడికాడ తదితర మండలాలకు చెందినవారు జిల్లా కేంద్రమైన అనకాపల్లి వచ్చి, వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. అయితే రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఐదేళ్లుగా అనకాపల్లి-చోడవరం రోడ్డు నిర్మాణంపై అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ హామీ ఇస్తూ వచ్చినప్పటికీ ఇంతవరకూ కార్యరూపం దాల్చలేదు.

వెంకటాపురం రహదారి అధ్వానం

పరవాడ మండలం వాడచీపురుపల్లి-వెంకటాపురం ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రహదారి పొడవునా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. రాళ్లు పైకి తేలడంతో ఈ రహదారి గుండా రాకపోకలు సాగించే వెంకటాపురం, నునపర్తి, రేఖవానిపాలెం, గొల్లగుంట, రావాడ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగేళ్లుగా రహదారి గోతులతో నిండిపోయి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోలేదు.


ధ్వంసమైన వాడచీపురుపల్లి-వెంకటాపురం ప్రధాన రహదారి

లంకెలపాలెం రోడ్డులో ప్రయాణం నరకప్రాయం


అసకపల్లి-లంకెలపాలెం రోడ్డులో వివిధ ప్రాంతాల్లో ధ్వంసమైన రోడ్డు

ముడుకులోతు గోతులు

సబ్బవరం మండలం అసకపల్లి-లంకెలపాలెం రహదారి గోతులమయమైంది. రెండేళ్ల నుంచి ఇదే పరిస్థితి నెలకొని ఉంది. నిత్యం వందలాది లారీలు ఫ్లైయాష్ లోడుతో రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు మరింత ధ్వంసమైపోయింది. అలాగే ఫ్లైయాష్ గాలిలో కలసి కళ్లలో పడుతోందని వాహనచోదకులు, ప్రయాణికులు, ఆటోలు, బస్సుల్లో ప్రయాణించేవాళ్లు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు.


రెడ్డిపల్లిలో అధ్వానంగా మారిన రహదారి

మూడేళ్లుగా సా....గుతున్న విస్తరణ

పద్మనాభం మండలం పద్మనాభం-రెడ్డిపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులు మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. 2021 మార్చి29న భూమి పూజ చేసి ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. అయితే నేటికీ పూర్తికాలేదు. రెడ్డిపల్లి గ్రామంలో కిలో మీటరు నిడివి కలిగిన రోడ్డయితే చాలా అధ్వానంగా ఉంది. ఈరోడ్డు విస్తరణ కారణంగా తాగునీటి పైపులైను పనులు పునరుద్ధరించకపోవడంతో గత ఏడాది నుంచి గ్రామానికి తాగునీరు కూడా లేకుండాపోయింది. టీడీపీ హయాంలో పద్మనాభం-శొంఠ్యాం, పద్మనాభం-మహారాజ్‌పేట రోడ్లను పూర్తిచేయగా ఐదేళ్ల వైసీపీ పాలనలో అతి తక్కువ నిడివి ఉన్న రోడ్డును కూడా పూర్తి చేయకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.


రెడ్డిపల్లిలో గోతులమయంగారోడ్డు

ఇదీ అంతర్రాష్ట్ర రహదారి!


లంకపాకలు బ్రిడ్జి వద్ద అధ్వానంగా తయారైన రహదారి

గూడెంకొత్తవీధి మండలం ఆర్వీనగర్ నుంచి నూతిబంద వరకు గల అంతర్‌రాష్ట్ర రహదారి అత్యంత అధ్వానంగా తయారైంది. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం కనీసం గుంతలను కూడా పూడ్చలేదు. ఈ అంతర్రాష్ట్ర రహదారి ఒడిశా, తెలంగాణ, చత్తీస్‌గడ్ రాష్ట్రాలను కలుపుతుంది. 2018 టీడీపీ ప్రభుత్వ హయాంలో రెండు లైన్ల రహదారిగా నిర్మాణానికి రూ.84 కోట్లు మంజురయ్యాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ నిధులు మరుగునపడిపోయాయి. ప్రస్తుతం ఆర్వీనగర్ నుంచి నూతిబంద వరకు సుమారు 12 కిలోమీటర్ల రహదారి అత్యంత అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులకు రవాణా కష్టాలు తప్పడం లేదు.

ఏడు గ్రామాల ప్రజలకు నరకం

108 కూడా నిలిచిపోయింది

రావికమతం మండలం కొట్నాబిల్లి రింగురోడ్డు ఎనిమిది గ్రామాలకు ఆధారం. మండలంలో చినపాచిల కాటా నుంచి టి.అర్జాపురం వరకూ ఉన్న 12 కిలోమీటర్ల ఈ రింగ్ రోడ్డు ద్వారానే మండల కేంద్రానికి, అటు కొత్తకోటకు జనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. 2009లో మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా అభివృద్ధి చేశారు. అది ఎంతో కాలం నిలవలేదు. కొట్నాబిల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రానైట్ నిక్షేపాలను భారీ వాహనాలతో తరలించడంతో ఈ రహదారి పూర్తిగా ఛిద్రమైంది. దీంతో అత్యవసర మైన 108 వాహన సేవలు కూడా నిలిచిపోయాయి.


కొట్నాబిల్లి -అర్జాపురం మధ్యలో రాళ్లుతేలిన రహదారిజ

అధ్వాన్నంగా బీఎన్ రోడ్డు


తేలికపాటి కురిసిన వర్షానికే పూర్తిగా బురదమయంగా మారిన తహసీల్దార్ కార్యాలయం సమీపంలో బీఎన్ రోడ్డు

నిత్యం ఈ రహదారి గుండా అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు

రోలుగుంట మండలంలో బీఎన్ రోడ్డు (చోడవరం-భీమునిపట్నం రోడ్డు) గత ఐదేళ్లుగా మరమ్మతులు లేక అధ్వానంగా తయారైంది. స్థానిక వెలంకాయలపాలెం నుంచి రోలుగుంట, కొత్తకోట వరకూ రోడ్డు గోతులమయంగా మారింది. రోలుగుంట తహసీల్దార్ కార్యాలయం సమీపంలో రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ రహదారిగుండా అనేక గ్రామాల ప్రజలు, వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.

బీఎన్ రోడ్డులో తీరని ఇబ్బంది


చోడవరం-వెంకన్నపాలెం రోడ్డులో అంభేరుపురం వద్ద అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి దుస్థితి

చోడవరం నియోజకవర్గంలో ప్రధానమైన బీఎన్ రోడ్డును ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పునర్నిర్మించలేకపోయింది. రూ.113 కోట్లతో చేపట్టిన పనులను పూర్తి చేయించలేకపోయింది. అన్నివర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఎన్నికలు వేళ ప్రధాన రహదారిపై తాత్కాలికంగా తారుపూతలు వేసి మమ అనిపించింది. కానీ చోడవరం-వెంకన్నపాలెం రోడ్డు మధ్యలో అంభేరుపురం వద్ద రోడ్డు ఇప్పటికీ అధ్వానంగా ఉంది. ఈ రోడ్డులో కనీసం గోతులు పూడ్చకపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.